నేటి దినపత్రిక
# సూర్య
www.surya.com
గురువారం
18 జులై
2024
పేజీలు 8
# అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్



# పిడుగురాళ్లలో నకిలీల జోరు..!

- తెలుసుకునే లోపే.. రైతన్నలకు తీరని నష్టం
- వ్యాపారుల స్వార్థంతో.. కర్షకులకు తప్పని కడగండ్లు
- మామూళ్ళ మత్తులో ఏవో (వైసీపీ) రెడ్డి..?!



## అన్నదాతల పుట్టి ముంచుతున్న నకిలీ పురుగు మందులు, బయోలు

దిగుబడులు లేవు.. గిట్టుబాటు ధరలు అసలే లేవు.. దీనికి తోడు నకిలీ పురుగు మందులు.. నకిలీ విత్తనాలు.. నకిలీ బయోలు.. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఎన్ని విధాలుగా ఆలోచించినా.. ఏది నకిలీదో..? ఏది అసలుదో..? తెలియక గత కొన్నేళ్ళుగా రైతన్నలు నష్టపోతూనే ఉన్నారు.. ఏ ఏడాదికి ఆ ఏడాది అంతా బాగుంటుందని సేద్యానికి దిగినా నష్టాలు మాత్రం తప్పడం లేదు.. కష్టాలు తీరడం లేదు.. అప్పుల భారం మోయక తప్పడం లేదు.. ఇదే పరంపర ఇంకా కొనసాగితే ఆత్మహత్యలు తప్పవని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

– పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్

3లో

# కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా గంగాధరరావు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణా జిల్లా నూతన ఎస్పీగా ఆర్ గంగాధరావు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అద్నాన్ నయీం అస్మి కృష్ణా జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహించగా సాధారణ బదిలీలలో భాగంగా భీమవరం జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆ స్థానంలో ఆర్.గంగాధరరావు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి విచ్చేసిన నూతన ఎస్పీ కి సిబ్బంది గౌరవ వందనం

మిగతా 3లో..

# అలసత్వం వహించొద్దు



- ఇసుక సరఫరా పారదర్శకంగా జరగాలి
- జేసీ సంపత్ కుమార్

కంచికచర్ల జులై 17 మేజర్ న్యూస్ : ఇసుక నిల్వ కేంద్రాల్లో ఇసుక సరఫరా పారదర్శకంగా జరగాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ అన్నారు. మండలంలోని కీసర గ్రామ సమీపంలో గల ఇసుక నిల్వ కేంద్రాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఇసుక సరఫరా జరుగుతున్న విషయం గురించి చర్చించారు. అలసత్వంగా వ్యవహరించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటి నాగుల్ మీరా, ఆర్ ఐ సుబ్రహ్మణ్యం,స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సత్యనారాయణ, స్థానిక ఎస్ఐ సుబ్రహ్మణ్యం, రెవెన్యూ పంచాయతీరాజ్ , మైనింగ్ అధికారులు పాల్గొన్నారు.



## గ్రామ దేవతకు అమరావతి రైతులు సారె



**తుళ్లూరు మేజర్ న్యూస్..** రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం మందడం గ్రామంలో అమరావతి రైతులు గ్రామ దేవతకు సారెను అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని అమరావతి రైతులు మహిళలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి విరాజిల్లాలని కాంక్షిస్తూ మొక్కిన మొక్కులకు గ్రామ దేవత పోలేరమ్మ తమ కోరికలను తీర్చిందని మహిళ రైతులు తెలిపారు. ఐదు సంవత్సరాలు వైసీపీ పాలక ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు కన్నీళ్లు కడగండ్లు కేసులు నానా విధాలుగా కష్టాలను చవిచూసామని కరుణ గల తల్లి మా కోరికలను తీర్చిందని అన్నారు. సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనాలు చెల్లించారు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించారు రాష్ట్ర రాజధాని అమరావతిని అభివృద్ధి చెందాలని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలని రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు పేదలు రైతులు కార్మికులు కష్టాలు తీర్చే విధంగా పాలక ప్రభుత్వం కు అమ్మ వారి దీవెనలను అందించాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అమరావతి మహిళలు రైతులు జేఏసీ నేతలు పాల్గొన్నారు

## కష్టాల్లో ఉన్న ప్రజలకు ఆపన్నహస్తం.. మంత్రి నారా లోకేష్

**మీ కమిట్ మెంట్ కు హ్యాట్సాఫ్ అంటూ నెటిజన్ల ప్రశంసలు**

**మంత్రి లోకేష్ చొరవతో గల్ఫ్ బాధితుడు శివ కథ సుఖాంతం**

**మంగళగిరి మేజర్ న్యూస్:** కష్టాల్లో ఉన్న వారెవరైనా సాయం కోరితే నేనున్నానని భరోసానివ్వడం యువనేత నారా లోకేష్ నైజం. ఈ అరుదైన లక్షణమే ఆయనను కోట్లాదిమంది ప్రజల అభిమాన నేతగా మార్చింది. ఏజంట్ల చేతిలో మోసపోయి గల్ఫ్ లో చిక్కుకున్న శివ ఉదంతం చివరకు మంత్రి లోకేష్ చొరవతో చివరకు సుఖాంతమైంది. తాజాగా అన్నమయ్య జిల్లా చింతపర్తికి చెందిన శివ పొట్టకూటి కోసం గల్ఫ్ వెళ్లి అక్కడ పడుతున్న ఇబ్బందుల తాలూకూ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేయగా, వైరల్ అయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ వెనువెంటనే స్పందించి ఎన్ఆర్ఐ టిడిపి గల్ఫ్ విభాగాన్ని అప్రమత్తం చేసి, తక్షణమే శివను ఇండియాకు రప్పించే ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. శివ చేసిన వీడియోలో తాను ఎక్కడనుంచి మాట్లాడుతున్నది చెప్పకపోవడంతో అతడి అడ్రస్ ను గుర్తించేందుకు ఎన్ఆర్ఐ టిడిపి విభాగం కొంత కష్టపడాల్సి వచ్చింది. లోకేష్ ఆదేశాలతో రెండురోజులపాటు గల్ఫ్ టిడిపి విభాగం నాయకులు గాలించారు మంత్రి నారా లోకేష్ చొరవతో శివ ఇండియాకు రావడంతో కథ సుఖాంతమైంది.

## విద్యార్థులు ఏకలవ్య ని ఆదర్శంగా తీసుకోవాలి

**..ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఏకలవ్య జయంతి పురస్కరించుకొని గుంటూరు నాజ్ సెంటర్ లోని ఏకలవ్య విగహానికి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ బుధవారం పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గుంటూరు నగర ప్రజలందకి తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. గురు భక్తి చాటే విషయం లో విద్యార్థులు ఏకలవ్యుడ్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గురు భక్తితో ఏకలవ్యుడు తన బోటనీ వెలును ఎలా అయితే ఇచ్చాడో అలానే విద్యను కానీ వృత్తిని కానీ నేర్పించే గురువుల పట్ల అంకిత భావంతో ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ తో పాటు వార్డ్ కార్పొరేటర్ సమత గారు, గుంటూరు ఏకలవ్య సంఘం నాయకులు, తూర్పు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడి కబంధహస్తాల్లో పీర్ల చావడి

### తాడికొండ మెయిన్ సెంటర్ లో ఉన్న 40 లక్షల విలువ చేసే పీర్ల చావిడి స్థలం కబ్జా



**తాడికొండ, మేజర్ న్యూస్ :** తాడికొండ గ్రామంలో మెయిన్ రోడ్డు ఉన్న పీర్ల చావడి (అష్రూఖాన) స్థలం కబ్జా చేసిన వైసిపి నాయకుడు. బుధవారం ముస్లింలకు సంబంధించిన మొహరం పండుగ, మొహరం పండుగ చేసుకోవాలంటే పీర్ల చావడి స్థలములో నిప్పుల కుంపటి ఏర్పాటు చేసుకొని పీర్లను ఊరేగిస్తారు. నిప్పుల కుంపటి కోసం స్థలము లేదు, అందులో ఉన్న పీర్లు లేవు అవి కూడా అమ్మేసిన కబ్జాదారుడు. అంతేకాకుండా తాడికొండ గ్రామంలో మెయిన్ రోడ్డు మీద ఉన్న పీర్ల చావటికి సంబంధించిన 80 గజాల స్థలాన్ని వైసీపీ నాయకుడు కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ కట్టారు. ఎటువంటి అనుమతులు లేకుండా షాపింగ్ కాంప్లెక్స్ కట్టడమే కాకుండా పంచాయతీ పన్ను కూడా వేయించి దాని ద్వారా కరెంటు మీటర్లు తీసుకొచ్చి 40 లక్షల స్థలాన్ని కబ్జా చేసిన వైసీపీ నాయకుడు. తాడికొండ గ్రామంలో ముస్లిం సమాజమంతా ఎన్నిసార్లు వక్ బోర్డు అధికారులను విన్నవించుకున్న చర్యలు తీసుకొని అధికారులు. అధికారులకు భారీగా డబ్బులు ముట్టినయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిమీద విచారణ జరిపించి పీర్ల చావిటికి సంబంధించిన స్థలాన్ని ముస్లిం సమాజానికి అప్పజెప్పాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. పీర్ల చావిడి స్థలంలో దేవతల విగ్రహాలు పెట్టి పూజలు చేస్తున్నారు. ముస్లిం సమాజం మనోభావాలను దెబ్బతీసే విధంగా జరుగుతున్న ఈ తతంగాన్ని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు పట్టించుకోకుండా వైసీపీకి నాయకుడిని కొమ్ముకాస్తున్నారు.

## ప్రతి ఫోటోగ్రాఫర్ సాంకేతిక పరంగా మార్పు చెందినప్పుడే మనుగడ సాధ్యం... అధ్యక్షులు జిలాని



**పొన్నూరు మేజర్ న్యూస్** మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఫోటోగ్రాఫర్ సాంకేతిక పరంగా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ జిలాని పేర్కొన్నారు. పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా కార్యవర్గం చే ఫోటో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు జిల్లా అధ్యక్షులు కోసూరి మాధవరావు బుధవారం స్థానిక అబ్దుల్ కలాం షాదీ ఖానా నందు ప్రమాణ స్వీకారం చేయించారు. ది పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షులుగా ఆర్కే రామకృష్ణ ,గౌరవ సలహాదారులు గా గంగాధర్ , వెంగళ రెడ్డి లు కన్వీనర్: షేక్ రహంతుల్లా కోఆర్డినేటర్ గా బి .ప్రసాద్, అధ్యక్షులుగా మొహమ్మద్ జిలాని ఉపాధ్యక్షులుగా గేరా సుధీర్ కార్యదర్శిగా డిబిజి తిలక్ ,సహాయ కార్యదర్శి గా షేక్ జానీ, కోశాధికారిగా బొమ్మిశెట్టిరామాంజనేయులు (రాము), కార్యవర్గ సభ్యులుగా షేక్ బాజీ,అత్యాల నోవా,గుర్రం పరమయ్య, కె .ఆంజనేయులు, ఆలపాటి సృజన్ ,గేరా చంటి లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన జిలాని మాట్లాడుతూ అసోసియేషన్ ఫోటోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ లోని సభ్యుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని, ఐడి కార్డులు, ప్రమాద బీమా( ఇన్సూరెన్స్) చేయించడంతోపాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయటం ద్వారా ఫోటోగ్రాఫర్లు సాంకేతికపరంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కోసూరి మాధవరావు మాట్లాడుతూ పొన్నూరు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ గత ఎన్నో సంవత్సరాలుగా ఫోటోగ్రాఫర్లకు సేవలు అందిస్తున్నదని, పొన్నూరు అసోసియేషన్ కు కావలసిన సహకారాన్ని తమ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి పరిష్కరించే విధంగా అసోసియేషన్ ముందుకు రావాలని, నూతన కార్యవర్గం అసోసియేషన్ సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వాతీ కలర్ ల్యాబ్ అధినేత ఉన్నవ అనిల్ మాట్లాడుతూ అసోసియేషన్ కు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు . నూతన కార్యవర్గ సభ్యులను వారు అభినందించారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన మహమ్మద్ జిలాని ,డిబిజి తిలక్ లను అసోసియేషన్ సభ్యులు, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రవి రాకేష్ దేవ్, ఎన్ బాలకృష్ణ లతోపాటు రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు సాయిరాం మురళి, సీసీ సాంబయ్య, ఎస్ ఎల్ కలర్ ల్యాబ్ అధినేత మురళి, కొల్లా ఫోటో స్టోర్స్ అధినేత పున్నారావు, డిజి సుబ్బారావు, షేక్ సుభాని , అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది... ఎమ్మెల్యే ధూళిపాళ్ల



**పొన్నూరు మేజర్ న్యూస్:** అడబిడ్డల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం గ్రామంలో ఈనెల 15వ తేదీన అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన 7వ తరగతి విద్యార్థిని శైలజ కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించారు. శైలజ మృతికి కారకుడైన నిందితుడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించి న్యాయం చేస్తామని ఆయన భరోసానిచ్చారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపునుంచి అన్నిరకాలుగా అండగా ఉంటామని.. ఆర్థిక సాయంతో పాటు ఇంటి స్థలం మంజరయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఇప్పటికే రాష్ట్ర హెూం శాఖ మంత్రితో మాట్లాడటం జరిగిందని.. పోలీసులు దర్యాప్తును మరింత వేగవంతం చేసి నిందితుడ్ని అరెస్ట్ చేస్తారని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. స్కూలుకు వెళ్లి చదువుకోవాల్సిన బాలిక ఇలాంటి పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఇలాంటి ఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో ఆడబిడ్డలపై చోటుచేసుకుంటున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. ఇందుకోసం ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. అలాగే భవిష్యత్తులో అడబిడ్డలపై ఇటువంటి దాడులు జరగకుండా నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## సామూహిక సత్య సాయి వ్రతం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక విద్యానగర్ మూడో లైన్‌లోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత శ్రీ సాయినాధుని సన్నిధానంలో తొలి ఏకాదశి, గురు పౌర్ణమి మహెూత్సవాల సందర్భంగా బుధ వారం సామూహిక సత్య సాయి వ్రతాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు ఆష ష్ శర్మ నిర్వహణలో బాబా మూల విరాట్ కు విశేష అభిషేకాలు,అర్చనలు అలంకరణ, జరిగాయి. వేద పండితులు చంద్రశేఖర శర్మ నిర్వహణలో 50 మంది భక్తులు సామూహిక సత్యసాయి వ్రతం నిర్వహించారు.సామూహికశ్రీ సాయిరాం నామ అఖండ సంకీర్తన జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు య డ్లపాటి అశోక్ కుమార్,అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య కార్యదర్శి య డ్లపా టి స్వరూప రాణి కార్యదర్శి మొవ్వా సంజీవరావు, ఆవుల అప్పారావు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాపై సెన్సార్ ఉండాల్సిందే

## కేంద్ర సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు దిలీప్ రాజా డిమాండ్




**తెనాలి,మేజర్ న్యూస్:** అశ్లీలాన్ని రోజురోజుకి పెంచి పోషిస్తున్న సోషల్ మీడియాపై సెన్సార్ పెట్టాల్సిందేనని ' మా- ఏపి' వ్యవస్థాపకులు,సినీ దర్శకుడు దిలీప్ రాజా డిమాండ్ చేశారు. మా డిమాండ్ ను కేంద్ర ప్రభుత్వం అమలుచేయకపోతే ప్రజాస్వామ్యవాదులు, మహిళా సంఘాల నాయకులు, అభ్యుదయ భావజాలంగల న్యాయవాదులని కలుపుకుని ఆందోళనకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు.సమాజాన్నిపట్టి పీడిస్తున్న సోషల్ మీడియా ప్రజల పతనానికి పరాకాష్ట కాదా అని ఆయన ప్రశ్నించారు.స్థానిక 'మా-ఏపీ' కార్యాలయంలో బుధవారం జరిగిన 'మా- ఏపి' కార్యవర్గ సభ్యులసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫేస్ బుక్, యుట్యూబ్, ఇన్‌స్టాగ్రాం, ట్విట్టర్ లాంటి ప్లాట్ ఫారంలలో అధిక శాతం అశ్లీలత, శృంగారం, అసభ్యకర పోస్టింగులు దర్శనమివ్వడాన్ని చూస్తుంటే భారతదేశ ఆచార సాంప్రదాయాలకు భంగంకలిగినట్లేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మా- ఏపి' న్యాయసల హాదారుడు కనపర్తి మధుకర్ మాట్లాడుతూ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తూ చట్టపరంగా తగిన చర్యలు తీసుకునేలా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు. సోషల్ మీడియాపై సెన్సార్ విధించమని ముందుగా కేంద్ర సమాచార శాఖమంత్రిని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేస్తామని అనంతరం పార్లమెంటులోని అన్నిరాజకీయపార్టీల నేతలతో సంప్రదించేలా కార్యవర్గ సభ్యులు తీర్మానాన్ని ఆమోదించారు.సోషల్ మీడియాలో డబుల్ మీనింగ్ ట్రోల్స్,మీమ్స్ క్రియేట్ చేస్తూ వ్యూస్ కోసం చేస్తున్న 'అతి'కారణంగా ఆయా యూట్యూబర్లుపై చట్టరీత్యా తగుచర్యలను పోలీసులు తీసుకోవాలని నటుడు మిలటరీ ప్రసాద్ సంబంధితఅధికారులను కోరారు.

# లక్ష్మీపురంలో రామ్ రాజ్ కాటన్ షోరూమ్ నూతన ప్రారంభోత్సవం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** తెలుగువారి సాంస్కృతి సాంప్రదాయం గౌరవిస్తూ పూర్వపు భారతీయ సాంస్కృతిని ప్రతి ఒక్కరిలో సాంస్కృతిక భావాన్ని పెంపొందించే విధంగా ఒక ప్రత్యేకమైన వస్త్రధారణను సౌత్ ఇండియా వ్యాప్తంగా పరిచయం చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గొప్ప సంస్థగా రామ్ రాజ్ కాటన్ నిలుస్తుందని తులసి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, పైనిర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి రమేష్ పేర్కొన్నారు. బుధవారం గుంటూరు లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ ఎదురు రాంరాజ్ కాటన్ షోరూం నూతన ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తులసి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, పైనిర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి రమేష్, శ్రీ వెంకట శివ పార్వతి స్పిన్నింగ్ మిల్స్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ మద్దాలి గిరిధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిని ప్రతిభందించే విధంగా దుస్తులను ఏర్పాటు చేసి ఒక ప్రత్యేకమైన గుర్తింపుతో రామ్ రాజ్ కాటన్ ప్రజలకు వస్త్రాలను అమ్మకం చేయటం అభినందనీయమన్నారు. ఒక మారుమూల ప్రాంతంలో చిన్న పరిశ్రమను స్థాపించి అనేక మందికి ఉద్యోగ ఉపాధి కల్పనతో పాటు ఒక ప్రత్యేక ఆలోచనతో తన వ్యాపారాన్ని వివిధ ప్రాంతాలకు విస్తరిస్తూ సమాజం పట్ల బాధ్యతతో అనేక గ్రామాలకు సహాయ సహకారాలు అందిస్తూ అదే ధోరణితో వ్యాపారాన్ని కూడా వివిధ ప్రాంతాలకు విస్తరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి రామ్ రాజన్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ రాజ్ కాటన్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత బాలికపై అత్యాచార హత్య దుర్మార్గం

## పోలీసులు నిర్లక్ష్యం వహిస్తే కార్యాచరణ ప్రకటిస్తాం

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ



**తెనాలి,మేజర్ న్యూస్:** మైనర్ బాలిక శైలజను అత్యాచారం చేసి హత్య చేయడం దుర్మార్గమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ అన్నారు.ఇటీవల చేబ్రోలు గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలిక మృతి పట్ల రూరల్ మండలం కొలకలూరు గ్రామ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ రేడియో అండ్ రీడింగ్ రూమ్ ఆవరణలో బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.తొలుత కారంచెడు మృత వీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేరుపోగు శైలజను అత్యాచారం చేసి హత్య చేసి రోజులు గడుస్తున్న నిందితుడను అదుపులోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు.ఈ కేసు పట్ల పోలీసులు నిర్లక్ష్యం వహించొద్దన్నారు.నాగరాజును అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని తెలిపారు.కేసును తారుమారు చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేస్తానని హెచ్చరించారు.తెదేపా సీనియర్ నాయకులు ఉన్నం రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఆ కుటుంబానికి న్యాయం చేయాలని,బాధిత కుటుంబానికి రూ. కోటి ఎక్స్ గ్రేషియా,ప్రభుత్వ ఉద్యోగం,ఎకరం సాగు భూమిని అందజేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మోదుకూరి దావీదు, ఉన్నం చిన్న జాను,ఉన్నం అంతోను, ఉన్నం సన్నీ,ఉన్నం ఇమ్మానుయేలు,ఉన్నం గోపి, గొరికపూడి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో శానిటేషన్ యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

## జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్యాన్ని ప్రజలకు అందించేందుకు వీక్లీ స్పెషల్ శానిటేషన్ యాక్షన్ ప్లాన్ మేరకు సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని డిఆర్సీ హాల్లో నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్య పనులు ప్రణాలికాబద్దంగా జరిగేందుకు జిఎంసి ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సూపర్వైజరి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సాదారణంగా ప్రజలు మెరుగైన పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాని అధికంగా కోరుకుంటారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించడం కనీస భాధ్యత అని అన్నారు. గుంటూరు నగరంలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా పై ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. నగరంలో మెరుగైన పారిశుధ్యాన్ని సాధించేందుకు ప్రతి డివిజన్ లో వీక్లీ వర్క్ ప్లాన్ ఉండాలని, సదరు ప్లాన్ ని ఆయా ప్రాంత ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు కూడా అందించాలన్నారు. కొన్ని ప్రాంతాలకు అధికంగా, మరికొన్ని ప్రాంతాలకు కనీసం త్రాగడానికి నీరు ఇవ్వలేక పోవడం సరికాదన్నారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని పైప్ లైన్ లు ఎక్కడైనా డ్రైన్ లో ఉంటే వెంటనే షిఫ్ట్ చేయాలని, ప్రజల నుండి అందే ఫిర్యాదులు వేగంగా పరిష్కారం చేయాలన్నారు. కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు వీక్లీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి, ప్లాన్ మేరకు పారిశుధ్య పనులు చేపడతామన్నారు. ఇప్పటికే 16 మంది సీనియర్ అధికారులను పారిశుధ్య పర్యవేక్షణకు విధులు కేటాయించామని, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. వీధి కుక్కలకు యాంటి బర్త్ కంట్రోల్ (ఏబిసి) ఆపరేషన్లు చేస్తున్నామని, సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. రిజర్వాయర్ పరిధిలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా స్థానికంగా ఏఈలు చర్యలు తీసుకోవాలన్నారు.

# అలరించిన భక్తి సంగీత విభావరి



**గుంటూరు (సాంస్కృతికం)మేజర్ న్యూస్:** స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ సాయిబాబా మందిరంలో స్వరరాగ సుధా ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులు అ కట్టుకుంది . గాయకులు కె. వి.సాయిబాబా శర్మ బృందం తమ గాత్రధారిలో పలు భక్తి గీతాలు శ్రావ్యంగా ఆలపించారు.కీ బోర్డుపై రామకృష్ణ తబలాపై షణ్ముఖ శర్మ వాద్య సహకరించారు, ఆలయ కమిటీఅధ్యక్షులు ఇమ్మడి రామారావు కళాకారులను సత్కరించారు.

# కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా గంగాధరరావు

(మొదటిపేజీ తరువాయి)

సమర్పించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు, ఏ ఆర్ అడిషనల్ ఎస్ పి ఎస్.వి.డి.ప్రసాద్, డిఎస్పీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎంతో ప్రఖ్యాత చరిత్ర కలిగిన కృష్ణాజిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని, ప్రజా సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను అనుసరించి విధి నిర్వహణ కనపరుస్తానని, ప్రత్యేకంగా మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. జిల్లాను నేర రహితం గా తీర్చి దిద్దేందుకు సిబ్బందిని ఎల్లవేళలా అప్రమత్తం చేస్తూ, సిబ్బంది సమస్యల పరిష్కారం లో ఎల్లవేళలా ముందు ఉంటానని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. చిన్నారులు, వృద్ధులకు, మహిళలకు రక్షణ కల్పిస్తామని తెలిపారు.

# పిడుగురాళ్ళలో నకిలీల.. జోరు..!

**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:** మినీ ముంబాయి, లైమ్ సిటీగా పేరొందిన పిడుగురాళ్ళలో నకిలీ గాళ్ళు రెచ్చిపోతున్నారు. పిడుగురాళ్ల అడ్డాగా పెద్ద ఎత్తున దందా చేస్తున్నారు. కొన్ని నకిలీలతో రైతన్నలే టార్గెట్ గా కోట్లలో వ్యాపారం చేస్తున్నారు. పిడుగురాళ్ల పరిధిలో కొన్ని వందల ఎకరాల్లో ప్రస్తుతం సేద్యం జరుగుతుంది. గతంలో పదుల సంఖ్యలో కంపెనీలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు వందల కంపెనీల పురుగు మందుల్ని ఉత్పత్తి చేస్తున్నారు. వాటిలో అనేక కంపెనీల మందులను అదే లేబుల్స్ తో తయారు చేసి రైతులకు అంటగడుతున్నారు. వాటిని వినియోగించిన తర్వాత గానీ అర్థం కావడం లేదు. అవి నకిలీ పురుగు మందులని. వాటిని అమ్మిన వారిని ప్రశ్నిస్తే వర్షభావం, తేమ, రకరకాల కారణాలు చెప్పి తప్పించుకుంటున్నారు. తీరా నష్టపోయామని అధికారులకు ఫిర్యాదు చేస్తే ఆ షాపుల నిర్వాహకుల నుండి ముడుపులు తీసుకుని రాజీ పడుతున్నారు అధికారులు. కొంతమంది వ్యాపారులు, కంపెనీలు రాకెట్ గా ఏర్పడి పేరుమోసిన పురుగు మందులను నకిలీలు తయారుచేసి మార్కెట్లో అమ్ముతున్నారు. వారితో కుమ్మక్కు అయిన పురుగుమందుల వ్యాపారులు రైతులకు అంటగడుతున్నారు. నమ్మకంతో వాటిని తెచ్చి వినియోగిస్తున్న అన్నదాత తీరని నష్టాన్ని చవి చూడాల్సి వస్తోంది. గతంలో తెగులు కనబడితేనే పురుగు మందులు కొట్టేవారు. అయితే ప్రస్తుతం తెగులు కనబడక పోయినా ముందస్తు నివారణ పేరుతో కంపెనీలు రైతులను ఊదరగొడుతుండడంతో తప్పనిసరిగా వేలాది రూపాయలు వెచ్చించి అన్నదాతలు పురుగు మందులను వాడుతున్నారు. పైగా రైతాంగంలో ఎక్కువ భాగం పురుగు మందుల డీలర్ల వద్ద ముందుగా అప్పు తీసుకుని పంట కోసిన తర్వాత చెల్లించే వారే అధికం. ఈ అవకాశాన్ని డీలర్లు సొమ్ము చేసుకుంటూ తమకు ఎక్కువ మార్జిన్ అందజేస్తున్న కంపెనీల పురుగు మందులే రైతులకు అంటగడుతున్నారు.

**మామూళ్ళ మత్తులో ఏవో (వైసీపీ) రెడ్డి..?!..** నకిలీ మందులను నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారి ఏవో (వైసీపీ) రెడ్డి..?! మామూళ్ళ మత్తులో గత కొన్నేళ్ళుగా జోగుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ అధికారి అసోసియేషన్ అధ్యక్షునితో కుమ్మకై నెలవారిగా అమ్యమ్యాలు పొందినట్లు విమర్శలు ఉన్నాయి. దుకాణాల తనిఖీలలో ఈ అధికారి కేవలం స్టాక్ రిజిస్టర్, ఎమ్మార్పీ ధరలకే పురుగు మందులు అమ్మాలని, బిల్లులు తీసుకోవాలనే నిత్యం చెబుతాడు కానీ నకిలీ మందుల తనిఖీ తూతూ మంత్రంగా చేసే వారని తెలిసింది. ఒకానొక సందర్భంలో పిడుగురాళ్ల పట్టణానికి చెందిన ప్రముఖ క్రిమినల్ లాయర్ దారా చెన్నయ్య ఈ అధికారిపై అప్పటి ఉన్నతాధికారులకు, వ్యవసాయ శాఖ మంత్రికి ఫిర్యాదు చేయగా కొందరు వైసీపీ నాయకులతో లాయర్ కు మంతనాలు చేశాడని సమాచారం. ఈ అధికారి పిడుగురాళ్ల ఏవో గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు రూ.కోట్లలో సంపాదించడనే ఆరోపణలు లేకపోలేదు. ఏదేమైనా ఏసిబి అధికారులు చొరవ తీసుకుంటే కానీ ఈ అధికారి అవినీతి లీలలు బయట పడవని పేర్కొంటున్నారు.







# ఘనంగా తొలిఏకాదశి తిరుణాళ్ల



**పోటెత్తిన భక్త జన సందోహం**

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే**

**భక్తుల అభీష్టం మేరకు త్వరలో మెట్ల మార్గన్ని ఏర్పాటు చేస్తాను : ఎమ్మెల్యే జీవీ**

**వినుకొండ, మేజర్ న్యూస్ :** కొండపై వేంచేసి యున్న గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి తిరుణాల మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.రామలింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణంలో ఉండటం వలన తొలి ఏకాదశి పండుగ సందర్భంగా భక్తులు స్వామివారి దర్శించుకునేందుకునేందుకు కొండపై దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో టెంపరరీ ఆలయం ఏర్పాటుచేసి గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ప్రత్యేక పూజకు హాజరుకాగా వారికి పేద పండితులు ఆశీర్వచనంతో ఘనంగా స్వాగతం పలికారు.వారు స్వామివారినీ దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆయన కృపకు పాత్రుడయ్యారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు. అమ్మ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదానం స్టాల్స్ సందర్శించారు. విశ్వహిందూ పరిషత్, పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటుచేసిన అన్నప్రసాదాలు, త్రాగునీటి కేంద్రాలను, వైద్య శిబిరాలను సందర్శించి వాటిని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆలయం,కొండ ఘాట్ రోడ్డు నిర్మాణ దశలో ఉన్నాయని,వాటిని పూర్తిచేసే బాధ్యత స్వామి వారు నాకు కల్పించడం మహాభాగ్యమని,సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నిధులు తెచ్చి త్వరితగతిన దేవాలయం,కొండపైకి తారు రోడ్డు నిర్మాణం చేపడతామని అన్నారు.ఆలయ నిర్మాణానికి నూతన కమిటీ,ఘాట్ రోడ్డు నిర్మాణానికి మొదట ప్రారంభించిన కమిటీ సభ్యుల భాగస్వామ్యంతో,ప్రజల సహాయ సహకారాలు, ఆశీస్సులతో పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వచ్చు మెట్ల మార్గం తొలగించారని,త్వరలో మెట్ల నిర్మాణం చేపట్టి భక్తుల అభీష్టం మేరకు మెట్ల మార్గం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో పట్టణానికి శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.గోదావరి పెన్నా నదుల అనుసంధానం త్వరిత్తగాతిన పూర్తి అయ్యేందుకు మా ప్రభుత్వానికి సహకారం కావాలని ఆ దేవుని ప్రార్ధించటం జరిగింది అన్నారు.దాని వలన సాగర్ కుడి కాలువకు భవిష్యత్తులో సాగు,త్రాగునీరు నిర్వీరమంగా వస్తాయాన్నారు. అలాగే వినుకొండ ప్రాంతంతోపాటు, పల్నాడు జిల్లా అభివృద్ధి చెందాలని అందుకు దేవుడు తనకు మరింత శక్తిని ప్రసాదించాలని కోరినట్లు తెలిపారు.హిమాలయ గురూజీ కొండపై అఖండ జ్యోతి కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. వినుకొండ ప్రాంతం గొప్పగా అభివృద్ధి చెందేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని అందుకు నియోజకవర్గ ప్రజలందరూ సహకారం అందించాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నకొండపై భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదాలు, త్రాగునీరు కేంద్రాలను ఏర్పాటుచేసి సేవలందించడం పట్ల తన సతీమణి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతిని ఆయన అభినందించారు.కొండపై వ్యాపారులు కొబ్బరికాయలు, ప్రసాదలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పు అని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు.రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద కొబ్బరికాయల వ్యాపారి కొబ్బరికాయాలను అధిక ధరకు విక్రయిస్తుండగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దృష్టికి రాగా వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కొబ్బరికాయ 30-40 రూపాయలు మాత్రం విక్రయించాలని ఆదేశాలిస్తే అధిక ధరలకు విక్రయించడం ఏమిటని దేవదాయ శాఖ అధికారులను ఆయన నిలదీశారు.భక్తుల వద్ద దోపిడీ చేస్తే సహించేది లేదని ,నిర్ణయించిన ధరలకు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశించారు.మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ తొలి ఏకాదశి పండుగ అంటే ఊరంతా పండుగని,నేడు వినుకొండ రామలింగేశ్వర స్వామి తిరుణాళ్లకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పునర్ వైభవం వచ్చిందన్నారు.త్వరలో ఆలయ నిర్మాణం,విగ్రహ ప్రతిష్ట మహోత్సవం,ఘాట్ రోడ్డు తారు రోడ్డు నిర్మాణం ఎమ్మెల్యే సహకారంతో పూర్తీ అవుతుందని తెలిపారు.తొలి ఏకాదశి,మొహరం పండుగలు ఒకేరోజు వచ్చినప్పటికీ వినుకొండలో హిందూ ముస్లింలు ఐక్యతతో మతసామరస్యానికి నిదర్శనంగా పండుగలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు తొలి ఏకాదశి పండుగ,వినుకొండ శ్రీ రామలింగేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవం, మొహరం పండుగ ఒకేరోజు వచ్చినప్పటికీ ముస్లింలు హిందువులపై అభిమానం,గౌరవంతో ముస్లిం సోదరులు మొహరం పండుగను జరుపుకొని ఊరేగింపును రేపు గురువారం నిర్వహించుకునేలా నిర్ణయం తీసుకోవడాన్ని చూస్తే వినుకొండలో ముస్లింలు హిందువులకు మధ్య ఉన్న ఐక్యతకు అద్దం పడుతుందన్నారు.ముస్లిం సోదరులు తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యే అభినందించారు.వారి వెంట జిల్లా జనసేన పార్టీ నాయకులు నిశ్శంకర్ శ్రీనివాసరావు,నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి యార్లగడ్డ లెనిన్ బాబు, న్యాయవాదులు నలబోలు రామకోటేశ్వరరావు, పొట్లూరి సైదారావు,పీవీ సురేష్ బాబు, పఠాన్ ఆయుబ్ ఖాన్,మోటమర్రి నరసింహారావు, పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాన కమిటీకి ప్రసంశలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పండుగ సందర్భంగా కొండ పండగకు వచ్చు భక్తులు సౌకర్యార్థం లక్ష్మీనరసింహస్వామి అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికిస్థానిక శాసనసభ్యులు జివి ఆంజనేయులు,మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావులు కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తొలి ఏకాదశికి 20వేల మంది భక్తులకి ప్రతి సంవత్సరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నటువంటి లక్ష్మీ నరసింహ స్వామి సేవకులు జాజులు మాల్యాద్రికి ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు.తిరుణాళ్ళ సందర్భంగా వచ్చు భక్తులకు ఎక్కడ ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ కమిటీ సభ్యులను వారు పేరుపేరుఅభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాక ప్రధాన సేవకులు జాజులు మాల్యాద్రి భక్త బృందం,ప్రముఖ అద్వకేట్లు పొట్లూరు సైదారావు,నల్లబోతుల రామకోటేశ్వరరావు,ముప్పాల జ్ఞానేశ్వర్ రావు,పువ్వాడ కృష్ణ,మోటమర్రి వెంకట నరసింహారావు,మీసాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## వైభవంగా అఖండ జ్యోతి ప్రజ్వలన

**వినుకొండ, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కొండపై శాంతి ఆశ్రమం ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రజ్వలన మహోత్సవ కార్యక్రమం బుధవారం సాయంత్రం వైభవంగా జరిగింది.అఖండ జ్యోతి ప్రజ్వలన మహోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు,జిల్లా ఎస్పీ కే శ్రీనివాసరావు,ప్రముఖులు పాల్గొని అఖండ జ్యోతిని వెలిగించారు.హిమాలయ గురూజీ అఖండ జ్యోతిని 1000 కిలోల ఆవు నెయ్యి, 650 మీటర్ల వత్తితో తయారు చేయడం జరిగింది. తమిళనాడులోని అరుణాచలం సమీపంలో తిరువన్నామాలై లో 73 ఏళ్ళుగా ఏర్పాటు చేస్తున్న అఖండ జ్యోతి మాదిరిగా వినకొండ కొండపై ఏర్పాటు చేయడం విశేషం.అఖండ జ్యోతి ప్రజ్వలనతో వినుకొండ ప్రజలు భక్తిపార్వశంలో మునిగిపోయారు. అఖండ జ్యోతిని తిలకించేందుకు భక్తులు భారీగా కొండపై తరలివచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ హిమాలయ గురూజీ గత మూడేళ్లగా రామలింగేశ్వర స్వామి కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషం అన్నారు.వినుకొండ నియోజవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకొని తాము అఖండ జ్యోతిని వెలిగించామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి దోపిడీలను శ్వేత పత్రం ద్వారా తెలియజేస్తున్నాం

## ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరుగుతుంది. వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు చేశారో, దందాలు చేశారో, ఏంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా బయటపెడుతున్నాం. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయి. వాటి విలువ రూ.35,576 కోట్లు పైనే. ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్ల దోచుకున్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో: 512ను రద్దు చేయడం జరిగింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ నేతలు భూదోపిడీకి పాల్పడ్డారు. ప్రైవేటు వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ గా నియమించి పేద ప్రజల భూములను కొట్టేయాలని పన్నాగం పన్నారు. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు సైతం అమలు చెయ్యలేదు. కానీ నల్ల చట్టంలోని లొసుగులను గ్రహించిన జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకున్నారు. సొంతవారి కోసం రికార్డులు సృష్టించే ఎత్తుగడను జగన్ రెడ్డి పన్నారు. గుజరాత్ లోఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ఇక్కడా తెస్తాం. తాము భూమి యాజమానులని కబ్జాదారులే నిరూపించుకోవాలి. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసీపీ నేతలే నిర్ణయించేవారు. అందుకు ముందే స్థలం కొని తిరిగి ప్రభుత్వానికి అధిక రేటుకు అమ్మేశారు. అనేక రెట్ల పరిహారం కొట్టేశారు. తక్కువ ధరకు రైతుల నుంచి భూములను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి ఇళ్ల స్థలాల కోసం అమ్మిన వైసీపీ నేతల భాగోతాల గురించి సాక్షాధారాలతో సహా శ్వేతపత్రంలో పొందుపరచడం జరిగింది. ఇళ్ల పట్టాల్లో వైసీపీ నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. వీరి దగ్గర నుంచి ప్రతీ రూపాయి వసూలు చేసి ప్రజా ఖజానాకు జమకడుతాం. విశాఖలో రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములను, తిరుపతి, రేణిగుంటలోని మఠం భూములను, పుంగనూరులో 982 ఎకరాలను కూడా కొట్టేశారు. దస్పల్లా భూములను కొట్టేసి ఇళ్లు కట్టారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్లల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. వీటిపై విచారణ చేపట్టాం. 13,800 ఎకరాల ఆవ భూములను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారు. తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునేవారు. వాటిలో భవనాలు కట్టుకున్నారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజా ధనాన్ని వృధా చేశారు. భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారు. భూముల రీసర్వే పేరుతో పాస్ బుక్ లపై జగన్ చిత్రం ముద్రించుకున్నారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు ఇచ్చుకున్నారు. మొత్తం రూ.3 వందల కోట్ల విలువైన భూమిని కేటాయించుకున్నారు. కొండలను సైతం జగన్ రెడ్డి ప్రభుత్వం అనకొండల్లా మింగేసి గుండులు కొట్టేశారు. ఇష్టాచారంగా నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ ఎమ్మెల్యేలే అక్రమంగా భూగర్భవనరులను తొవ్వేశారు. వైసీపీ నేతలు ఇసుకాసురల అవతారాలెత్తి ఇసుకను మింగేశారు. వందలాది టిప్పర్ల ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నా అధికారులు పట్టించుకోలేదు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి నూతన ఇసుక విధానం పేరుతో భవన నిర్మాణ రంగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం కుప్ప కూల్చింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను సైతం వైసీపీ నాయకులు వదిలి పెట్టలేదు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేశారు. జేపి వెంచర్స్ చెల్లించాల్సిన మోత్తం నుంచి రూ.800 కోట్లు మినహాయించారు. మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టుకోవచ్చని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రెస్ నోట్ ద్వారా విడుదల చేశారు.

# భూదందాలు, సహజ వనరుల దోపిడీకి పెద్ద పీట వేసిన వైసీపీ

## విలేకరుల సమావేశంలో కొమ్మాలపాటి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వం గత ఐదేళ్లలో భూదందాలు, సహజ వనరుల దోపిడీకి పెద్ద పీట వేసిందని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి భూదందాల ద్వారా, సహజ వనరుల దోపిడీల ద్వారా తన అనుయాయులకు లబ్ధి చేకూర్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ఐదేళ్ల కాలంలో ఎన్ని వేల ఎకరాల భూధందాలకు పాల్పడ్డారో శ్వేత పత్రాల ద్వారా రాష్ట్ర ప్రజల ముందు ఉంచడం జరిగిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్ల కాలంలో 1,75,000 ఎకరాల భూదందా కు పాల్పడిందని, దాని ద్వారా 35,500 కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అడ్డుపెట్టుకుని భూదందాలను కొనసాగించారని, ఇటువంటి భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో నెంబర్ 512ను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. గ్రామాలలో జగనన్న హౌసింగ్ కాలనీ లు ఎక్కడ ఏర్పాటు చేయాలో ముందే నిర్ణయించుకుని, ఆ ప్రాంతంలోని భూములను తక్కువ ధరలకు కొట్టేసి, ప్రభుత్వానికి మూడు రెట్లు అధికంగా అమ్మి సొమ్ము చేసుకున్నారన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండు ఎకరాల చొప్పున నామమాత్రపు రుసుముతో 33 ఏళ్లకు లీజ్రాసుకున్నారన్నారు. సహజ వనరులైనటువంటి ఇసుక, మట్టి ఇష్టం వచ్చినట్లు దోచుకుని సొమ్ము చేసుకున్నారన్నారు, గత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి, జెపి వెంచర్స్ అనే ఒకే ఒక సంస్థకు తప్పు చెప్పి దోపిడీకి తెర లేపేరన్నారు.గృహ నిర్మాణ శాఖకు సరఫరా పేరుతో 95 లక్షల టన్నుల ఇసుకను బొక్కేసారన్నాడు, అదేవిధంగా జేపీ వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి 800 కోట్ల రూపాయలను తొలగించేసారన్నారు, మింగేసిన ఇసుకతో దాదాపుగా పది లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టొచ్చు అన్నారు.ఈ విధంగా గత ప్రభుత్వం చేసిన అక్రమాలను స్వేతపత్రం రూపంలో ప్రజల ముందుఉంచడమే కాకుండా జరిగిన అక్రమాలపై విచారణ జరిపే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు.



## అధికారులకు అభినందనలు తెలిపిన జీవీ

**వినుకొండ, మేజర్ న్యూస్ :** కొండపై తొలి ఏకాదశి పండుగ సందర్భంగా రామలింగేశ్వర స్వామి ఆలయం లో శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు,మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పండగ ఏర్పాట్లు సహకరించిన దేవాదాయ శాఖ, మున్సిపల్ సిబ్బందికి, పోలీస్ శాఖ వారికి,జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పూజ అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఐదు మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర క్రీడాకారుడు శ్రీహరి జన్మదిన వేడుకలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఈపూరు మండలం చిన్న కొండాయ పాలెం గ్రామానికి చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కోమటి గుంట శ్రీహరి జన్మదిన వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు జివి ఆంజనేయులు హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి హరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిడిపి పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా ఉంటూ రజక సాధికారిక సమితి రాష్ట్ర సోషల్ మీడియా సభ్యుడుగా సేవలందిస్తున్న శ్రీహరిని అభినందించారు.ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సెల్ సోషల్ మీడియా సభ్యునిగా ఈపూరు మండల ఐటీడీపీ సభ్యునిగా టిడిపిలో పనిచేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.బీసీలకు టిడిపి పార్టీ లోనే సముచిత గౌరవం, స్థానం ఉంటుందని అన్నారు.అనంతరం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పలువురు క్రీడాకారులు, తెదేపా నాయకులు చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## భక్తులకు పేలాల పిండి ప్రసాదం పంపిణీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పర్వదినం సంధర్భంగా వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు త్రిబుల్ ఎక్స్ సోప్స్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కంపెనీ డిస్టబ్యూటర్ భాస్కర్ బుధవారం పేలాల పిండి పంపిణీ చేపట్టారు.గత ఇరవై నాలుగు సంవత్సరల నుండి ప్రతి తొలి ఏకాదశి నాడు పరమశివుడికి ఎంతో ప్రీతిపాత్రమైన పేలాల పిండి ని భక్తులకు అందజేస్తున్నందుకు మా జీవితం ధన్యమైంది అన్నారు. ఈ సందర్బంగా డిస్టబ్యూటర్ భాస్కర్, దారా మల్లికార్జున రావు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా తిరునాళ్ళకు వచ్చి భక్తులకు పేలాల పిండి ప్రసాదంగా సమర్పించుటకు సహకరించిన త్రిబుల్ ఎక్స్ సోప్ సంస్థ ఎండి మాణిక్య వేల్ కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.పేలాల పిండి ఆరోగ్య కరమని,సీజనల్ వ్యాధుల నుండి ఆరోగ్య రక్షణ పొందవచ్చునన్నారు. తిరునాళ్ళకు వచ్చి అశేష భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సాధ్యమైనంత త్వరలో రాష్ట్రం ఆర్ధికకష్టాల నుంచి బయటపడాలి : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** రాష్ట్రం ఆర్థిక అగాథం నుంచి బయటపడాలని విశిష్ఠ తొలి ఏకాదశి పూజల సందర్భంగా ఆ విష్ణు మూర్తిని వేడుకున్నట్లు తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్రానికి శాపంగా మారిన వైకాపా పాపాల నుంచి విముక్తి లభించాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సంపదలతో నిండాలని ఆ దేవుడిని కోరుకున్నానన్నారు . ఆ చల్లని కృపతో రాష్ట్రం ఆర్థిక కష్టాలు తీరి, అభివృద్ధి పరుగులు తీయాలని. ప్రజలందరికి ఆనందం, ఐశ్వర్యం కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు చెప్పారాయన. బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రం అయిన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని ప్రత్తిపాటి పుల్లారావు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కొండ దిగువన ఉన్న కాకతీయ సత్రంలో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హొమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై, కూటమి ప్రభుత్వంపై మెండుగా ఉండాలన్నదే అందరి ఆకాంక్ష అన్నారు. ధర్మం పాటించే, గౌరవించే పాలనలో తప్పకుండా కోరిన కోరికలు తీరతాయనే నమ్మకంతో ఉన్నామన్నారు. రాష్ట్ర పునర్ని ర్మాణం, బ్రాండ్ ఏపీ బలోపేతం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టే ప్రతిపని విజయవంతం కావాలని ప్రత్యేకంగా కోరుకున్నట్లు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు తెలిపారు .

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం లోని పలు దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించుకున్నారు. ఆ దేవాలయాల పూజాలు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. తొలి ఏకాదశి పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు దేవాలయాలకు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేయించారు. మొర్జంపాడు సమీపంలోని భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులు శివలింగానికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మండాది హరినాథ్ ఆధ్వర్యంలో భక్తుల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు వేలాది సంఖ్యల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## తెదేపా కార్యకర్త రత్నంను పరామర్శించిన అర్తిమళ్ల



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల తెదేపా అధ్యక్షుడు మరియు జిల్లా కార్యదర్శి అయిన అర్తిమళ్ల రమేష్ బుధవారం అనారోగ్యం తో హాస్పిటల్ లో వున్న కాశీపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ నీలం రత్నకుమర్ ని మరియు పాటిబండ్ల గ్రామానికి చెందిన పి రమేష్ నీ గుంటూరు హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. వారి ఆరోగ్య స్థితిగతులను విచారించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు అర్ధిమళ్ళ రమేష్ తో పాటు పాటిబండ్ల శివయ్య పాటిబండ్ల బాలయ్య తదితరులు ఉన్నారు.

## తొలి ఏకాదశి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి భాష్యం లావణ్య



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ఆషాడ మాస తొలి ఏకాదశిని పురస్కరించుకొని పెదకూరపాడు లోని రామాలయం లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీమహావిష్ణువు క్షీరాబ్ది యందు శేష పాన్పుపై శయనించే ఏకాదశి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటే అశ్వమేధ యాగం చేసినంత పుణ్యఫలం లభిస్తుందని మన పురాణాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. తెలుగు పండుగలను మోసుకొచ్చే తొలి ఏకాదశిని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, వేగుంట రాణి, కల్పన, ముంతాజ్,లీలావతి, లక్ష్మీ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యంబిటిని పరామర్శించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణ ప్రముఖులు ఎం బి టి సుభాని మేస్త్రి కొద్దిరోజుల క్రితం జరిగిన ప్రమాదంలో వైద్యం చేయించుకుని ఇంటికి చేరుకున్నారని తెలుసుకొని, శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని మరి కొద్ది రోజుల్లో మీరు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. వారి వెంట సోమేపల్లి శ్రీనివాసరావు ,షేక్ జిలాని యూత్, షేక్ నాసరవలి, ఏవీఎం సుభాని, షేక్ జిలాని అడ్వకేట్,అత్తులూరి షరీఫ్ ,షేక్ మహబుల్లా, తదితరులున్నారు.



# ఆర్టీసీ కార్మికులను నమ్మించి మోసం చేసిన జగన్ రెడ్డి: ప్రత్తిపాటి

### ప్రత్తిపాటిని సత్కరించిన చిలకలూరిపేట ఆర్టీసీ డిపో ఉద్యోగ సంఘాలు

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులను మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నమ్మించి మోసం చేసిన వ్యక్తి మరొకరు లేరని ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అంతకు ముందు వరకు ప్రగతిరథ చక్రాలుగా ఉన్న ఆర్టీసీ జగన్ దెబ్బతో రోడ్డున పడే దుస్థితి దాపురించిందని, కార్మికుల సంక్షేమాన్ని పూర్తి విస్మరించారన్నారు. విలీనం పేరిట కూడా ఆర్టీసీ కార్మికుల ప్రయోజనాలను కాలరాసి వారు కోలుకోలేని విధంగా దెబ్బ తీసిన దుర్మార్గుడు జగన్అని మండిపడ్డారు. చిలకలూరిపేట ఆర్టీసీ డిపో ఉద్యోగ సంఘాలు బుధవారం ప్రత్తిపాటి పుల్లారావును ఘనంగా



సన్మానించారు. ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే స్పందించారని ఆయనకు వారంతా కృతజ్ఞతలు తెలిపారు. భారీ గజమాలతో పాటు శాలువతో ప్రత్తిపాటిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి ఆర్టీసీకి నూతన జవసత్వాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందన్నారు. కొత్తబస్సులు, సర్వీసుల పెంపు, కార్మికుల ప్రయోజ నాల పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ప్రణాళికలతో ఉన్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీకి మరింత ఆదరణ, ఆదాయం రెండు పెరుగుతాయన్నారు. 2019 ఎన్నికల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ పేరుకి చేసినా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని ప్రయోజనాలు కల్పించలేదు సరికదా ఆర్టీసీలో ఉన్నప్పుడు దక్కిన అనేక సదుపాయాలనూ కోసేశారు, బకాయిలనూ చెల్లించలేదన్నా రు. విలీనం జరిగి ఏళ్లు గడుస్తున్నా వారికి ఏ పింఛను ఇస్తారో చెప్పలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఆ సమస్యలన్నీ పరిష్కరించాల్సి ఉందన్నారు.

## గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని కలసిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** గుంటూరు రేంజ్ నూతన ఐజీగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐపీఎస్ అధికారి సర్వశ్రేష్ఠ త్రిపాటిని కలసి, శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాధారణ బదిలీల్లో భాగం గా కీలకమైన గుంటూరు రేంజ్ ఐజీగా సమర్థుడైన అధికారిని నియమించడం మంచి పరిణామం గా భావిస్తున్నామన్నారు. గుంటూరులోని ఐజీ కార్యాలయంలో కలిసిన ప్రత్తిపాటి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి కేవలం ఆయనను కలవడం కోసం మాత్రమే వచ్చామని అంతకు మించి ఏమీ ప్రత్యేకత లేదన్నారు. ఈ సందర్భంగానే పల్నాడు జిల్లాలో శాంతిభద్రతలు, ఇతర అంశాలపైనా చర్చించినట్లు తెలిపారు.



# ఘనంగా మండలంలో మొహరం వేడుకలు

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో ఘనంగా మొహరం వేడుకలు బుధవారం జరిగాయి. మండలంలోని మాచవరం గంగిరెడ్డిపాలెం రేగులగడ్డ వేమవరం పిల్లుట్ల తదితర గ్రామాలలో మొహరం పండుగను పొలాలకు మతాలకతీతంగా అందరూ కలిసి జరుపుకున్నారు. పేర్ల చావిడిలను కమిటీ సభ్యులు విద్యుత్ అలంకరణతో వెలుగులు కనిపించేలా తీర్చిదిద్దారు. ముస్లిం పెద్దలు పేర్ల చావిడి వద్ద ముజారులుచే మొహరం వేడుకలను నిర్వహింపచేయించారు. పీర్ల పండగ చివరి రోజు



కత్తల్ చుట్టూ తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. పేర్లు చావిడి వద్ద చిన్నారులకు ఆట వస్తువులు, కొనుగోలు చేసేందుకు వాతావరణం కలిగింది. ప్రశాంతమైన వాతావరణంలో పండగలు జరుపుకునే విధంగా మాచవరం పోలీస్ సిబ్బంది సహకారంతో నిర్వహించుకున్నారు.



## సేవా సమితి ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

**వినుకొండ, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి తిరునాళ్ల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జిమ్ జానీ ఆధ్వర్యంలో తిరునాళ్లకు విచ్చేయుచున్న భక్తుల కొరకు పులిహోర పులిహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్ పర్సన్ జీవి ఆంజనేయులు, లీలావతి స్ఫూర్తిగా తీసుకొని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ తొలి ఏకాదశి పర్వదినం ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని రైతులు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్లా,వాసు నాయుడు,అల్లాబక్షు,భారత్, మౌలాలి,అలీ,జిలాని,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెల కుదిటి వెంకటరావు 47వ వర్ధంతి వేడుకలు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం జిల్లా పార్టీ నాయకులు, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్, నెల కుదిటి వీరవెంకట వెంకట వరప్రసాద్ (బుజ్జి) తండ్రి నెల కుదిటి వెంకట్రావు 47వ వర్ధంతి సందర్భంగా పెదకూరపాడు స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో మహాలక్ష్మి చెట్టు వద్ద స్వర్గీయ వెంకట్రావు సేవలు స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా పార్టీ నాయకులు బుజ్జి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, బుజ్జి అభిమానులు, బుజ్జి యువసేన, స్థానిక ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# టెట్‌కు సిద్ధంకండి...

**16,347 పోస్టులతో ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ సిద్ధమైంది. టెట్ పరీక్షలో అర్హత సాధిస్తేనే డీఎస్సీ రాసేందుకు వీలు ఉంటుంది. ఇప్పటికే గత ఫిబ్రవరిలో టెట్ నిర్వహించినప్పటికీ మరో సారి నోటిఫికేషన్ రావటం, నూతనంగా డీఎస్సీకి అర్హత సాధించిన అభ్యర్థులు, గతంలో టెట్‌లో అర్హత సాధించలేక పోయిన అభ్యర్థులతో పాటు తమ స్కోరు మెరుగు పరచు కోవాలనుకునే వారికి ప్రస్తుత టెట్ నోటిఫికేషన్ ఓ సువర్ణావకాశం, ఈ నేపథ్యంలో టెట్ 2024 పరీక్ష విధానం.. సిలబస్‌లో ఎలాంటి అంశాలు ఉంటాయి...? అర్హత మార్కులు, తదితర వివరాలు తెలుసుకుందాం..**

ఏపీ టెట్ జులై నోటిఫికేషన్ వచ్చేసింది. జులై3వ తేదీ నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆగస్టు 3వ తేదీ వరకు ఆన్‌లైన్ లో అప్లయ్ చేసుకోవచ్చు. పూర్తి వివరాలను https://aptet. apcfss.in, http://cse. ap.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ముఖ్య వివరాలు**

- టెట్‌ను పేపర్–1ఎ, 1బీ, పేపర్–2ఎ, 2బీల పేరుతో మొత్తం నాలుగు పేపర్లుగా నిర్వహించనున్నారు.
- పేపర్–1ఎ ఒకటి నుంచి అయిదో తరగతి వరకు ఉపాధ్యాయులుగా బోధించాలనుకునే వారు రాయాల్సిన పరీక్ష.
- పేపర్–1బీ అనేది ఒకటి నుంచి 5వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా పనిచేయాలనుకునే వారు రాయాల్సి ఉంటుంది. స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్స్‌లో టీచర్లకు ఈ పేపర్ ఉత్తీర్ణత తప్పనిసరి అనే ఎస్‌సీటీఈ నిబంధనలకు అనుగుణంగా దీన్ని ప్రవేశ పెట్టారు.
- పేపర్–2ఎ ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్‌గా బోధించాలనుకునే వారు ఉత్తీర్ణత సాధించాల్సిన పేపర్.
- పేపర్–2బీ ఆరు నుంచి 8వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌గా బోధించాలనుకునే వారు అర్హత సాధించాల్సి ఉంటుంది.
- లాంగ్వేజ్ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు సదరు లాంగ్వేజ్ ఆప్షనల్ సబ్జెక్టుగా బ్యాచిలర్ డిగ్రీ లేదా బ్యాచిలర్ ఆఫ్ ఓరియెంటల్ లాంగ్వేజ్ ఉత్తీర్ణులవ్వాలి. లేదా సంబంధిత లాంగ్వేజ్‌లో పీజీ ఉత్తీర్ణతతో పాటు లాంగ్వేజ్ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు లేదా సదరు లాంగ్వేజ్ మెథడాలజీతో బీఈడిలో ఉత్తీర్ణత తప్పనిసరి.

**పరీక్ష విధానం:**

- ఏపీ టెట్ పరీక్షను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు. రోజుకు రెండు సెషన్లలో ఉంటుంది. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు ఉంటుంది. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేంద్రాలను ఎంపిక చేశారు. రాష్ట్రం బయట ఉన్నవారి కోసం సెంటర్లను హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్నారు.

పరీక్ష ఫీజు: రూ.750.

దరఖాస్తువిధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**సిలబస్, పరీక్షా విధానం**

- టెట్ పేపర్1ఎ, 1బీ, పేపర్2ఎ, 2బీలను 150 మార్కులకు నిర్వహిస్తారు.
- అన్ని పేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2:30 గంటల సమయం అందుబాటులో ఉంటుంది.
- ఏపీ టెట్‌లోని అన్ని పేపర్లలోనూ అభ్యర్థులు తప్పనిసరిగా కనీస ఉత్తీర్ణత మార్కులు పొందాలి. ఒక్కసారి అర్హత సాధిస్తే జీవిత కాలంపాటు సంబంధిత సర్టిఫికెట్ తో డీఎస్సీ రాయవచ్చు.
- టెట్ లో మార్కులకు డీఎస్సీలో వెయిటేజ్ ఉంది. 20 శాతం మార్కులు డీఎస్సీలో యాడ్ అవుతాయి. టెట్ ,డీఎస్సీ రెండింట్లో వచ్చిన మార్కుల ఆధారంగా తుది జాబితాను రూపొందించి ఫలితాలను విడుదల చేస్తారు.



**ఇలా అప్లై చేసుకోండి....**

- అర్హత గల అభ్యర్థులు మొదటగా అధికారిక వెబ్ సైట్ https://aptet.apcfss.in లోకి వెళ్లాలి.
- Payment అనే ఆప్షన్ పై క్లిక్ చేసి మొదటగా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయాలి.
- పేమెంట్ ప్రక్రియ పూర్తి అయితే లాగిన్ ఐడీ క్రియేట్ అవుతుంది.
- ఈ లాగిన్ వివరాలతో మీ దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేయవచ్చు.
- ఫొటో, సంతకంతో పాటు కావాల్సిన పత్రాలను అప్ లోడ్ చేయాలి.
- సబ్మిట్ బటన్ పై నొక్కి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయవచ్చు.
- ప్రింట్ లేదా డౌన్లోడ్ అనే ఆప్షన్ పై నొక్కి అప్లికేషన్ ఫారమ్‌ను పొందవచ్చు. హాల్ టికెట్ల సమయంలో అప్లికేషన్ నెంబర్ అవసరపడుతుంది.

**విభాగాలు మార్కుల వివరాలు...**

**పేపర్-1ఎ, -1బి :**

- పేపర్–1ఎ, పేపర్–1బీలను అయిదు విభాగాల్లో 150 మార్కులకు నిర్వహిస్తారు.

**చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ:** లాంగ్వేజ్–1, లాంగ్వేజ్–2, మ్యాథమేటిక్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ సబ్జెక్టులు ఉంటాయి. ఒక్కో విభాగం నుండి 30 ప్రశ్నలు చొప్పున మొత్తం 150 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. లాంగ్వేజ్–1 సబ్జెక్ట్ కింద తెలుగు, ఉర్దూ, హిందీ, బెంగాలీ, కన్నడ, మరాఠీ, తమిళం, గుజరాతీ లాంగ్వేజ్‌లను ఎంచుకోవచ్చు.

**పేపర్-2ఎ :**

ఈ పేపర్‌లో నాలుగు విభాగాలు ఉంటాయి. చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ 30 ప్రశ్నలు –30 మార్కులు, లాంగ్వేజ్–1 : 30 ప్రశ్నలు –30 మార్కులు, లాంగ్వేజ్–2, ఇంగ్లీష్ : 30 ప్రశ్నలు – 30 మార్కులు, సంబంధిత సబ్జెక్ట్ : 60 ప్రశ్నలు–60 మార్కులకు పరీక్ష ఉంటుంది. మొత్తం 150 ప్రశ్నలు – 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. నాలుగో విభాగంగా నిర్వహించే సంబంధిత సబ్జెక్ట్ విషయంలో... మ్యాథమాటిక్స్ & సైన్స్ టీచర్స్ అభ్యర్థులు మ్యాథ్స్ & సైన్స్ విభాగాన్ని, సోషల్ టీచర్లు సోషల్ స్టడీస్ విభాగాన్ని, లాంగ్వేజ్ టీచర్లు సంబంధిత లాంగ్వేజ్‌ను ఎంచుకొని పరీక్ష రాయాలి.

**పేపర్-2బి :**

పేపర్–2బీని కూడా పేపర్–2ఎ మాదిరిగా నాలుగు విభాగాల్లో నిర్వహిస్తారు. మొదటి మూడు విభాగాలు పేపర్–2ఎ లోనివే ఉంటాయి. నాలుగో విభాగంగా డిజేబిలిటీ స్పెషలైజేషన్ సబ్జెక్ట్ & పెడగాజీ ఉంటుంది. ఈ విభాగంలో 60 మార్కులకు - 60 ప్రశ్నలతో పరీక్ష నిర్వహిస్తారు. మొత్తం నాలుగు విభాగాలు కలిపి 150 ప్రశ్నలతో 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. నాలుగో విభాగంలో అభ్యర్థులు తాము స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు లో చదివిన సబ్జెక్ట్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. అన్నిపేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2.30 గం.ల సమయం ఉంటుంది.

**అర్హతలు ....**

- టెట్ పేపర్1–ఎకు 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతలో పాటు డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్ 1–బీకు 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతలో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్‌లో డిప్లమా ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్ 2–ఎ కు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతలో పాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్2–బీకు 50శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత లో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్‌లో బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి. దీనికి సంబంధించిన పూర్తి వివ రాలకు http://cse.ap.gov.inవెబ్‌సైట్ చూడండి.

టెట్ రాసే అభ్యర్థుల అర్హతల గతంలో ఉన్న పలు నిబంధనలను మార్పులు చేశారు. ఇవి 2024 ఫిబ్రవరి టెట్ నుంచీ అమలులోకి వచ్చాయి. 1వ తరగతి నుంచి 5 వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్లకు నిర్వహించే టెట్–1 పేపర్‌కు రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్ఈడీ), నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (బీఈఎల్ఈడీ) చేసిన వారే అర్హులని తెలిపింది. అంతేకాకుండా పేపర్ 1 రాసే అభ్యర్థులు ఇంటర్మీడియట్‌లో 50శాతం మార్కులు సాధించి ఉండాలి. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు టెట్ పేపర్–2ఏ రాసేందుకు డిగ్రీలో 50 శాతం మార్కులు తప్పనిసరి అనే నిబంధన ఉంది. దీన్ని సవరించి ఆ మార్కులను 40శాతానికి తగ్గించింది. గతంలో ఎస్టీటీ పోస్టులకు బీఈడీ చేసిన వారికి అర్హత కల్పించి, డీఎస్సీ, టెట్ కలిపి 100 మార్కులకు పరీక్ష నిర్వహించారు. టీజీటీ వారికి ఇంగ్లిష్ లో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు.

**టెట్‌లు అర్హత సాధించాలంటే....**

టెట్‌లో అర్హతకు ఓసీ అభ్యర్థులు 60శాతం (90 మార్కులు) బీసీ అభ్యర్థులు 50శాతం (75 మార్కులు), ఎస్సీ,ఎస్టీ,పీహెచ్ అభ్యర్థులు 40శాతం (60 మార్కులు) సాధించాలి.

- డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.
- టెట్, డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు.
- అభ్యర్థులు 750 రూపాయలను అప్లికేషన్ ఫీజు కింద చెల్లించాలి.
- హాల్ టికెట్లను 25–7– 2024వ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.
- ఇతర వివరాలు, సందేహాలకు ఈ కింది హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి. 9505619127, 9705655349,8121947387, 8125046997

**మంచి మార్కులకు సూచనలు:**

- చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజిలో ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, శిశువు విద్యా ప్రణాళిక, బోధన పద్ధతులు, మూల్యాంకనం, నాయకత్వం, గైడెన్స్, కౌన్సెలింగ్ గురించి అధ్యయనం చేయాలి.
- లాంగ్వేజ్–1లో స్కూలుస్థాయిలో తెలుగుసబ్జెక్ట్ పుస్తకాలతో పాటు తెలుగు బోధన పద్ధతులను చదవాలి.
- ఇంగ్లీష్‌లో పార్ట్స్ ఆఫ్ స్పీచ్, ఆర్టికల్స్, డైరెక్ట్ & ఇన్‌డైరెక్ట్ స్పీచ్, డిగ్రీస్ ఆఫ్ కంపారిజన్, వొకాబులరీ.. మొదలైన అంశాలపై అవగాహన తో చదవాలి.
- మ్యాథమేటిక్స్& ఎన్‌విరాన్‌మెంటల్ స్టడీస్ కు పేపర్–1 లో ప్రాథమిక అంశాలపై ఒకటి నుండి అయిదో తరగతి స్థాయి వరకు, పేపర్–2లో మ్యాథ్స్, సైన్స్ ప్రశ్నల క్లిష్టత ఇంటర్ స్థాయిలో ఉంటుంది. ఎన్విరాన్‌మెంటల్ పేపర్‌లో సైన్స్‌తోపాటు సమకాలీన అంశాలపైనా ప్రశ్నలు ఉంటాయి.
- సైన్స్‌కు పేపర్–2 కోసం ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలుచదవాలి.
- సోషల్ స్టడీస్ ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలను చదవాలి. సివిక్స్‌కు సంబంధించి తాజా అంశాలు చదవాలి.
- మెథడాలజీ విభాగంలో ప్రధానంగా బోధనా పద్ధతులు, టీచర్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎమ్), బోధన ఉద్దేశాలు, విలువలు, లక్ష్యాలను చదవాలి. పేపర్–1,పేపర్–2లో సిలబస్ అంశాలు ఒక్కటే అయినా, వాటి క్లిష్టత స్థాయిలో తేడా ఉంటుంది. దీన్ని గుర్తించి ప్రిపరేషన్ చేయాలి.
- గత ప్రశ్నాపత్రాలను సాధించటం ద్వారా ఏప అంశాలలో ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయో తెలుస్తుంది. దీనికనుగుణంగా ప్రిపరేషన్ మలుచు కోవాలి.
- ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తే విజయం మీదే..!

**ఏపీ టెట్ 2024 ముఖ్య తేదీలు:**

- ఏపీ టెట్ నోటిఫికేషన్ - 2-7-2024.
- దరఖాస్తులు ప్రారంభం - 3-7-2024.
- దరఖాస్తులకు తుది గడువు - 3-8-2024
- ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ- 3-8-2024
- టెట్ మాక్ టెస్ట్ విడుదల తేదీ - 19-9-2024
- హాల్ టికెట్లు డౌన్‌లోడ్ తేదీ - 22-9-2024
- టెట్ ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ - 3-10-2024 నుంచి 20-10-2024 వరకు రెండు సెషన్స్‌లో
- టెట్ ప్రాథమికకీ 4-10-2024న విడుదల చేస్తారు. ఈ కీపై అభ్యంతరాలను 5-10-2024 వరకు స్వీకరిస్తారు.
- టెట్ తుది కీని 27-10-2024న రిలీజ్ చేస్తారు.
- 2-11-2024న టెట్ తుది ఫలితాలు విడుదల చేస్తారు.

(టెట్‌కు 90రోజులు, తరువాత డీఎస్సీకి 90 రోజులు ప్రిపరేషన్‌కు సమయం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించటంతో గత షెడ్యూల్‌లో మార్పులు చేసి పై షెడ్యూల్ జారీ చేశారు.)

# దేవతా చెట్లను నాటుదాం



- జనసేనాని పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు
- ప్రమాదకర కోనో కార్పస్ చెట్ల స్థానంలో వేప , ఉసిరి , తులసి వంటి దేవతా చెట్లను నాటుదాం
- వైసీపీ చేసిన విధ్వంసం నుంచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది
- పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రకృతి ప్రేమికుడు సాధినేటి మంజునాథ ఆధ్వర్యంలో పంచవటి మొక్కలు నాటిన జిల్లాజనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

జనసేన పార్టీ ప్రధాన సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధిక ప్రాధాన్యం ఇస్తూ కార్యాచరణ రూపొందించటం ఎంతో సంతోషకరమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పర్యావరణానికి ప్రమాదకరంగా మారిన వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కల పెంపకానికి ఇతోధికంగా ప్రోత్సాహిస్తూ పర్యావరణ పరిరక్షకుడిగా పవన్ కళ్యాణ్ వినుతికెక్కాడని ఆయన కొనియాడారు. పవన్ కళ్యాణ్ పిలుపునందుకొని ప్రకృతి ప్రేమికుడు , దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్ అగ్రహారంలోని ఎత్తురోడ్డు సెంటర్లో ఆయన పంచవటి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో జరిగిన పర్యావరణ విధ్వంసం మానవాళికి ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ పర్యటించిన ప్రతీచోటా చుట్టుపక్కల ఉన్న వందల ఏళ్ళనాటి పచ్చని చెట్లని సైతం నరికేసారని మండిపడ్డారు. ఈ నేపధ్యంలో కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించటం ఎంతో ముదావహం అన్నారు. ఈ మహాయజ్ఞంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులమవుదామని , భావితరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపధ్యంలో మానవాళికి ఉబ్బసం , ఆస్మా వంటి వ్యాధులకు కారణమవుతున్న కోనో కార్పస్ చెట్ల స్థానంలో ఉసిరి , తులసి , రాగి , నేరేడు , బిల్వ వంటి దేవతా వృక్షాలను నాటాలని ప్రజల్ని కోరారు. మొక్కలు నాటడమే కాకుండా అవి పెరిగి పెద్దయ్యే వరకు బాధ్యతగా వాటిని సంరక్షించాలని అప్పుడే మన లక్ష్యం సంపూర్ణంగా నెరవేరుతుందని ఆళ్ళ హరి అన్నారు. తొలుత రాగి , తులసి , నేరేడు , ఉసిరి , వేప మొక్కలు నాటి పూజలు చేశారు. కార్యక్రమంలో జీ వెంకట్రావు , ఆకుల వెంకటేశ్వర్లు , తన్నీరు ఉదయ్ , కేదార్ , శివ , చైతన్య , బెల్లంకొండ రాము , నాజర్ వలి తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ ఫిలింలు ఓపెన్ కాకుండా సర్వర్లను ప్రభుత్వం బ్లాక్ చేయాలి

**తోట సంగమేశ్వర రావు డిమాండ్**



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** బ్లూ ఫిల్ములు రాష్ట్రంలో ఓపెన్ అవ్వకుండా సర్వర్లను బ్లాక్ చేసే చర్య రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చేపట్టాలని కమ్యూనిస్టు ఇండియా జాతీయ కార్యదర్శి తోట సంగమేశ్వర రావు(సంగమ్) కోరారు. ఈ విషయమై ఎప్పటినుంచో ప్రభుత్వాన్ని కోరుతున్నామని అయితే స్పందన రాలేదని తాజాగా నంద్యాల జిల్లా ముచ్చుమర్రి ఘటనలో ఫోన్లో అలాంటి చిత్రాలు చూసి బాలిక విషయంలో ప్రవర్తించామని మైనర్లు ఒప్పుకున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో బ్లూ ఫిల్ములు రాష్ట్రంలో ఓపెన్ అవ్వకుండా చర్య తీసుకునే విషయమై ప్రభుత్వాన్ని మరొక మారు కోరుతున్నామన్నారు. ఈనెల 20వ తేదీన చలో ముచ్చుమర్రి కార్యక్రమానికి పిలుపునిచ్చామని పది రోజులు గడుస్తున్నప్పటికీ బాలిక దేహం దొరకకపోవడం రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరాయంగా మహిళలపై ముఖ్యంగా బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు హత్యల నేపథ్యంలో కదలిక కోసం న్యాయం కోసం చలో ముచ్చుమర్రి కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు.

## గుంటూరు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సతీష్ కుమార్



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్ బుధవారం బాధ్యత స్వీకరించారు. తొలుత ఎస్పీ కార్యాలయంలోని వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులతోపాటు ప్రజలు కూడా భాగస్వామ్యులు కావాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా, పేకాట, శాంతిభద్రతలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారని ఎస్పీ విలేకరులకు వివరించారు.

## దాతృత్వాన్ని చాటుకున్న లెప్రసీ సొసైటీ



**నేటి దినపత్రిక సూర్య మెడికల్ గుంటూరు జిల్లా** ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో లో క్యాన్సర్ రోగులకు మంచి వైద్యం అందించడంతో రోగుల సహాయకులు దాతృత్వాన్ని చాటుకుంటున్నారని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో కు లెప్రసీ సొసైటీ 20 వేల విలువ గల మూడు వీల్ చైర్స్ ను అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు మంచి వైద్యం అందించడం వల్ల సంతోషం గా వెళ్లుతున్నారని అన్నారు. క్యాన్సర్ కు అవసరమైన వైద్యం రోగులకు అందుతుండటం వల్ల ఆసుపత్రి అభివృద్ధి కోసం వీల్ చైర్స్ ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ శివరామ కృష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ లు ఆషా నజని, గంగమ్మ, నాట్కో కో ఆర్డినేటర్ వై అశోక్ కుమార్, సొసైటీ కో ఆర్డినేటర్ మామిడి రాధిక, పి. గోపాలకృష్ణ, వరలక్ష్మి, లలిత సుందరి పాల్గొన్నారు

# నల్లచెరువులో సైడ్ కాలువలకు శంకుస్థాపన

**రూ. 37 లక్షలతో సైడ్ డ్రైన్ నిర్మాణం: ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 19వ డివిజన్ నల్లచెరువు 2వ లైన్ లో సైడ్ డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన నిర్వహించారు. బుధవారం నల్లచెరువులో రూ.37లక్షలతో సైడ్ డ్రైన్ల నిర్మాణం చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. నియోజకవర్గంలో పారిశుధ్య పనులకే తన తొలి ప్రాధాన్యం అని, అనేక రోగాలు ఈ డ్రైనేజి నిర్వహణ సక్రమంగా లేకపోవటం అని, అనేక చోట్ల మురుగు నీరు రోడ్ల మీద పొంగిపొర్లుతున్నాయని వీటన్నిటి మీద తాను దృష్టి పెట్టాను అని, అవసరం అయ్యిన చోట్ల క్షేత్ర స్థాయిలో తానూ పర్యటించానని, వీటన్నిటిని మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ దృష్టికి తీసుకొని వెళ్లానని, త్వరలోనే ఈ సమస్యలకు పరిష్కారం లభించబోతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. వనమా నరేంద్ర, రాళ్లబండి రామరాజు, తెలుకుట్ల హనుమాయమ్మ, పానకాల లక్ష్మణ్,రహీం, చంద్రగిరి బాబు,యోగేశ్వరావు, పులి కృష్ణ, బత్తుల రమణమ్మ, టెంట్ హౌస్ బాబు, పరిమి రమేష్, ఉమర్ వలి, విజయలక్ష్మి, ఆంజనేయులు, రాము, మాధవి, ఆసియా,వెంకట్ పాల్గొన్నారు.



## వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో బుధవారం తొలి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు మాధవస్వామి బృందం స్వామి వారికి విశేషంగా అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. భక్తులు తెల్లవారుజుము నుంచే స్వామి దర్శనానికి బారులుదీరారు. స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ పాలకమండలి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, కార్యవర్గ సభ్యులు పర్యవేక్షించారు.

## శ్రావణానందంగా శాస్త్రీయ సంగీత కచేరి



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక బ్రాడీపేట శ్రీ సిద్దేశ్వర పీఠపాలి త ఓంకార క్షేత్ర ప్రాంగణంలో గాయత్రి సంగీత సన్మండలి ఆధ్వర్యంలో సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవాల సందర్భంగా బుధవారం జరిగిన శాస్త్రీయ సంగీత కచేరి ప్రేక్షకులనుఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటీ కార్యదర్శి ఎన్. నారాయణమూర్తి జ్యోతి ప్రజల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక కళాకారులు 20 మంది తమ గాత్రధారులలో నారాయణ తీర్థుల విరచిత తరంగాలను శ్రావ్యంగా ఆలపించారు. వయోలిన్ పై చా వలి శ్రీనివాస్ మృదంగంపై సిహెచ్ సూర్య వా ధ్య సహకారం అందించారు కార్యక్రమాలను అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ పి.విజయ ఎం.వై.శేష రాణి పర్యవేక్షించారు.




# పారిశుధ్య కార్మికులపై ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సఫాయికర్మ చారి పనివారల, వారి కుటుంబాల సంక్షేమం కొరకు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సపాయి కర్మ చారి లేబర్ ఏపీ స్టేట్ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎంఎల్ నారాయణ అన్నారు. బుధవారం అవనిగడ్డ 4, వార్డు గొట్టం మిల్లులో అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, మండలాల్లోని సపాయి కర్మ చారి పని వారాల సమావేశం పారిశుధ్య కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు ఎర్రంశెట్టి రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల కింద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు పనిచేయుచున్న సపాయికర్మ చారి పారిశుధ్య పనివార్లకు సంబంధిత స్థానిక సంస్థలు ప్రైవేట్ సంస్థలు కార్మికులకు ఐడి కార్డులు. కనీస వేతనాలచట్టం, 1948,, పారిశ్రామిక వివాదాల చట్టం,1947,నిబంధనల ప్రకారం కనీస వేతనాలు, కార్మిక భీమా చట్టం 1948, నిబంధన ప్రకారం ఈ.ఎస్.ఐ. కార్మిక భవిష్య నిధుల చట్టం 1952, ఈపీఎఫ్. ప్రయోజనాలు కల్పించాలని, స్థానిక సంస్థల కింద పనిచేయు పారిశుధ్య కార్మికులకు బ్లౌజులు మాస్కోలు లాంటి రక్షణ పరికరాలు తో పాటు యూనిఫారం కొబ్బరి నూనె చెప్పులు అందించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి స్థానిక సంస్థల కింద పని పనిచేయు పారిశుధ్య కార్మికుల కొరకు మెడికల్ క్యాంపులు నిర్వహించాల్సిన అవసరం ఉందని, సపాయికర్మ చారి పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు చెందిన విద్యార్థి విద్యార్థినీలకు (1)ఒకటో తరగతి నుండి (10)పదో తరగతి వరకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా యూ.సి.ఓ.స్కాలర్ షిప్పులు, వారి ఉన్నత విద్య నిమిత్తం నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర స్థాయి విద్యకు 10 లక్షలు, విదేశీ విద్య నిమిత్తం 20 లక్షలు విద్య రుణాలు అందించాల్సిన అవసరం ఉందని, అంటరాని వృత్తుల కారణంగా ఆర్థికంగా విద్యాపరముగా వెనుకబడిన సఫాయి కర్మచారి (పారిశుధ్య కార్మికులు) పిల్లలకు కార్పొరేట్ హైస్కూల్లో మంచి విద్యను అందించడానికి విద్యాహక్కు చట్టంలోనినిబంధనల ప్రకారం 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఉచిత ఉన్నత విద్య అందించే విషయంలో మండల స్థాయి జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు శాఖా పరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీ ఆర్డర్ నం.2/2022, తేదీ: 13/04/2022. నిబంధనల ప్రకారం. 5వ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్‌లో సఫాయి కర్మచారి కార్మికుల పిల్లలకు ప్రతి కేటగిరీలో 3% సీట్ల రిజర్వేషన్ విషయంలో రెసిడెన్షియల్ విద్యా సంస్థలు సంబంధిత కుటుంబాల పిల్లలను విద్య వంతులుగా తీర్చిదిద్దు విషయంలో ప్రభుత్వాల జోక్యం చాలా అవసరమన్నారు.

సఫాయి కర్మచారి పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు ఒకే చోట నివేశ స్థలాలు కేటాయించి గృహాలు నిర్మించి ఇవ్వాలని, సంబంధిత సమూహాలకు సంబంధించి కమిటీ హాలు కూడా నిర్మించి ఇవ్వాల్సిన అవసరం ఉందని, సపాయికర్మ చారి పారిశుధ్య పనివారల పునరావాస చట్టం, (2013 25 ఆఫ్ 2013) నిబంధనల ప్రకారం స్వయం ఉపాధి పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని, సఫారీ కర్మ చారి పారిశుధ్య పనివారల సంక్షేమం విషయంలో స్థానిక సంస్థలు జిల్లా యంత్రాంగం సంబంధిత కుటుం బాలు ప్రభుత్వపరంగా వారు పొందగోరు సహాయం అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో కోడూరు, నాగాయలంక,అవనిగడ్డ, సఫాయి కర్మచారి పారిశుధ్య కార్మిక నాయకులు ప్రభుత్వ ప్రైవేటు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఫిల్మ్ మేకింగ్, ఫోటోగ్రఫీలో కెనాన్ తదుపరి తరం ఆవిష్కరణలు




**విజయవాడ, మేజర్ న్యూస్ :** డిజిటల్ ఇమేజింగ్ సొల్యూషన్స్‌లో అగ్రగామి సంస్థ కెనాన్ ఇండియా, నేడు తన ఈవోఎస్ ఆర్ సిరీస్ కి ఈవోఎస్ ఆర్1, ఈవోఎస్ ఆర్5 మార్క్ 2 అనే రెండు ప్రత్యేక జోడింపులను ఆవిష్కరిం చింది. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ విభాగంలో మార్గదర్శకులుగా, కెనాన్ మళ్లీ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు, తన తదుపరి తరం తెలివైన ఫీచర్లు, నాణ్యత, వేగం, సౌలభ్యంతో వినియోగదారుని అంచనాలను అధిగమించేం దుకు సిద్ధంగా ఉంది. ఈవోఎస్ ఆర్1 అనేది మీడియా, వీడియో ప్రొడక్షన్ డి పార్ట్మెంట్లతో పాటు తీవ్రమైన షూటింగ్ పరిస్థితుల్లోనూ నిర్ణయాత్మక క్షణాన్ని క్యాప్చర్ చేయాల్సిన యాక్షన్ జానర్ ఫోటోగ్రాఫర్లను లక్ష్యంగా చేసుకుని కంపె నీ విడుదల చేసిన మొదటి ఫ్లాగ్షిప్ ఈవోఎస్ ఆర్1 సిస్టమ్ కెమెరా. ఈవోఎస్ ఆర్5 మార్క్ 2, పూర్తి ఫ్రేమ్ మిర్రర్ లెస్ కెమెరా కాగా, ఇది ఈవోఎస్ ఆర్5ని అధిగమిస్తూ, అధిక పనితీరుతో కొత్త 45 మెగాపిక్సెల్ బ్యాక్ ఇల్యూమినేటెడ్ స్టాక్ సీఎంఓఎస్ సెన్సార్, యాక్సిలరేటెడ్ క్యాప్చర్ ఇమేజ్ ప్రాసెసర్ సిస్టమ్ వంటి అద్భుతమైన ఫీచర్లను కలిగి ఉంటుంది. అదనంగా, ఇది ఐ కంట్రోల్ ఏఎఫ్, సినిమా ఈఓఎస్ ఫీచర్లు వంటి అప్గ్రేడ్లను కలిగి ఉంది. కెనాన్కు చెందిన అత్యుత్తమ 5 సిరీస్ ను ఈవోఎస్ సిస్టమ్ నుంచి తదుపరి తరానికి తీసుకువెళుతుంది. ఈ కార్యాచరణలు ఈవోఎస్ ఆర్5 మార్క్ 2ని ఫోటో, సినిమా నిపుణుల కోసం నిజమైన ఆల్ రౌండర్ కెమెరాగా మారుస్తాయి.

## సెవెన్ హిల్స్‌ను కొనుగోలు చేసిన ఎంజిఎం హెల్త్‌కేర్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రఖ్యాత మల్టీ-స్పెషాలిటీ క్వాటర్నరీ-కేర్ హెల్త్‌కేర్ గ్రూప్, ఎంజీఎం ఈరోజు కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియలో సెవెన్‌హిల్స్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా సెవెన్‌హిల్స్ హాస్పిటల్, విశాఖపట్నంను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. ఈ కొనుగోలుతో, ఎంజిఎం హెల్త్‌కేర్ గ్రూప్ మొదటి ఆసుపత్రిని ప్రారంభించిన 5 సంవత్సరాల స్వల్ప వ్యవధిలో 1000 కంటే ఎక్కువ పడకల మైలురాయిని సాధించింది. కొనుగోలు గురించి వ్యాఖ్యానిస్తూ, డాక్టర్ ప్రశాంత్ రాజగోపాలన్, డైరెక్టర్, ఎంజిఎం హెల్త్‌కేర్ ఇలా అన్నారు, "ఎంజిఎం హెల్త్‌కేర్, సెవెన్‌హిల్స్ ఆసుపత్రిని వ్యూహాత్మకంగా కొనుగోలు చేయడం చెన్నై వెలుపల కూడా మా ఉనికిని విస్తరించాలనే మా ప్రయత్నాన్ని,, నాణ్యమైన, సరసమైన, వ్యక్తిగతీకరించిన ఆరోగ్య సంరక్షణను అందించాలనే మా లక్ష్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. విశాఖపట్నంలో గొప్ప వారసత్వం కలిగిన గౌరవనీయ సంస్థ అయిన సెవెన్‌హిల్స్‌తో భాగస్వామ్యం ద్వారా, మేము వైజాగ్‌తో పాటు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని రోగులకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కొనుగోలు ఎంజిఎం హెల్త్‌కేర్ యొక్క భౌగోళిక విస్తరణ వ్యూహానికి అనుగుణంగా ఉంది. తద్వారా నిబద్ధతతో, మేము మా సామర్థ్యాలను మరింత మెరుగుపరుస్తూ, రోగులకు గొప్ప ఆరోగ్య సంరక్షణను అందించడానికి తోడ్పడుతుందని చెప్పారు.

## స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌పై తల్లులకు అవగాహన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్‌లో భాగంగా పెనమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని యనమలకుదురు-2 సచివాలయంలోని కమ్యూనిటీ సెంటర్‌లో జరుగుతున్న వ్యాధి నిరోధక కార్యక్రమానికి హాజరైన తల్లులకు, చిన్న పిల్లల సహాయకులకు జిల్లా ఆరోగ్య విద్యా, విస్తరణాధికారి బి.శివ సాంబిరెడ్డి డయేరియా నియంత్రణలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కలిగించారు. శిశు మరణాలు అధికంగా సంభవించడానికి రెండవ ప్రధాన కారణం డయేరియా కావున ప్రజలు వారి కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా నీళ్ల విరేచనాలు, వాంతులు వంటి అనారోగ్య సమస్యలు సంభవించిన వెంటనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని, జింకు మాత్రలను 14 రోజులు పాటు తప్పనిసరిగా వాడవలసినదిగా తెలిపారు. ఇంటింటికి సచివాలయ పరిధిలోని ప్రతి గృహంలో వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలను పంపిణీ చేయుట జరిగినది కావున ప్రజలకు అవసరమైనప్పుడు వెంటనే ఉపయోగించవలసిందిగా కోరారు. దీనితోపాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఆహార శుభ్రత, కాచి చల్లార్చిన మంచినీటిని ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజారోగ్యాధికారి జె. లక్ష్మయ్య, ఆరోగ్య కార్యకర్త ఎం.నాగమణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొహరం సందర్భంగా భారీ అన్న వితరణ



**నందిగామ, జూలై 17, మేజర్ న్యూస్:** మొహరం పండుగ సందర్భంగా కాగితాల బజార్‌లో పీర్ల చావిడి వద్ద భారీ అన్న వితరణ నిర్వహించారు. పిర్లు వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హసన్ సాహెబ్ కుమార్తె రంజాన్ బి, నరేంద్ర కుటుంబ సభ్యులు, పటాన్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు మాని ఫిర్యాదు చేసి పట్టించాలి

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాజీ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు విమర్శలు, ఆరోపణలు మాని ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే అధికారులకు ఫిర్యాదు చేసి పట్టించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా విచ్చలవిడిగా జరిగిన దోపిడీని, అనైతిక కార్యక్రమాలను ఒక్క రోజులో అరికట్టలేమని, గతంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలను చూసి చూడనట్లు వ్యవహరించిన అధికారులలో మార్పు రావాల్సి ఉందన్నారు. నియోజకవర్గంలో అసాంఘిక కార్యక్రమాలు, సహజ వనరుల దోపిడీని అరికట్టడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు.

## జనసేన సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నెల 18 నుంచి మొదలు కానున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని జనసైనికులు అందరూ విజయవంతం చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. ఈ నాలుగో విడత సభ్యత్వ నమోదులో అవనిగడ్డ నియోజకవర్గం నుంచి అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి మరోసారి కృష్ణాజిల్లాలో నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు పార్టీ నియమించిన క్రియాశీలక వాలంటీర్ల ద్వారా సభ్యత్వ నమోదు జరుగుతుందని తెలిపారు.

## కిసాన్ రైతు గుర్తింపు కార్డు పొందండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రైతులకు ఎంతో ప్రయోజనకరమైన సభ రైతు గుర్తింపు కార్డు రైతుల ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కోరారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చిన కిసాన్ సభ కృష్ణాజిల్లా కో ఆర్డినేటర్ ఎస్.ఉదయ్ నాగ సతీష్ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌ని మర్యాద పూర్వ కంగా కలిసి సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిసాన్ సభ ప్రాజెక్టు గురించి ఎమ్మెల్యేకు వివరించారు. కిసాన్ సభ రైతు గుర్తింపు కార్డు ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలు వివరించారు. కార్య క్రమంలో అవనిగడ్డ మండల కిసాన్‌సభ ఈఓ నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు విశేషంగా నిర్వహించారు. ఆగమ పండితులు దీవి బాలకృష్ణమాచా ర్యులు పంచామృతాలతో అభిషేకాలు జరుగకగా ధర్మకర్త పోతరాజు గోపాల కృష్ణమూర్తి, కృష్ణకుమారి దంపతులు విశేష పూజలు చేశారు స్వామి వారు చందనోత్సవ అలంకారంలో విశేషంగా దర్శనమిచ్చారు.అనంతరం స్వామి వారికి ఊంజల్ని సేవ నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీనారాయణుడికి ధర్మకర్తలు సారెను సమర్పించారు.

### వైభవంగా సత్యనారాయణ వ్రతాలు

స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించగా దాదాపు 50 మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పెద్ద ప్రసాదాలు వితరణ చేశారు.

## బీహార్‌లో రెండు రోజులపాటు "పెన్" జాతీయ సమావేశాలు



**హనుమాన్ జంక్షన్, జూలై 16, మేజర్ న్యూస్ :** "పెన్ " జర్నలిస్టు సంఘ జాతీయ సమావేశాలు బీహార్ స్టేట్ సాసారంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ అమరావతి క్యాపిటల్ రీజియన్ ప్రెసిడెంట్ తాడి రంగారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగష్టు 3, 4 తేదీలలో భీహర్ రాష్ట్రంలోని రోహ్తాస్ జిల్లా సాసారం పట్టణంలో జరిగే "పెన్" అనుబంధ సంస్థ ఎన్ యూ జే (ఇండియా) న్యూ ఢిల్లీ సంఘ జాతీయ సమావేశాలకు విచ్చేయు సభ్యులు గురువారం లోపు సమచారం అందించాలన్నారు. సాసారం సభాస్థలికి నియరెస్ట్ విమానాశ్రయాలు గయ, పాట్నా, వారణాశి విమానాశ్రయాలు అందుబాటులో ఉంటాయన్నారు.

## కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణాజిల్లా నూతన ఎస్పీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణా జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆర్ గంగాధరరావు బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఇరు శాఖల సమన్వయంతో ప్రజలకు పూర్తి స్థాయి న్యాయం కోసం పోలీసు శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ కి తెలిపారు.

## త్యాగాన్ని స్మరిస్తూ మొహర్రం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మొహర్రం సందర్భంగా ముస్లిం సోదరులకు సంఘీభావాన్ని ప్రకటించారు. స్థానిక కోనేరు సెంటర్లో అమరవీరులను తల్చుకుంటూ చెస్ట్ బీటింగ్ రక్త తర్పణ కార్యక్రమాన్ని ముస్లింలు చేపట్టారని తెలిపారు. కర్బలా యుద్ధంలో మహమ్మద్ ప్రవక్త మనవడు ఇమామ్ హుస్సేన్‌తో పాటు ఆయన అనుచరుల వీరమరణాన్ని గుర్తు చేసుకుంటూ మొహర్రం జరుపుకుంటారని ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి మాసంమొహర్రం అని వారిని స్మరిస్తూ ఊర్లలో పీర్లను ప్రతిష్టించి ఊరేగిస్తూ నిప్పుల గుండాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పీర్లను చేతబట్టి నిప్పుల గుండం ప్రవేశం చేస్తారని అన్నారు. మొహర్రం మాసంలో ముస్లింలు ఆడంబరాలకు దూరంగా ఉంటూ సంతాపదినాలుగా పాటిస్తారని, ముస్లిం సోదరులకు సంఘీభావం ప్రకటిస్తూ వివిధ సంఘాలు కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు జనసేన టిడిపి నాయకులు పురప్రజలు పాల్గొన్నారు.

## గిరోహే హుస్సేనీ ఆధ్వర్యంలో చెస్ట్ బీటింగ్ కార్యక్రమం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మొహర్రం సందర్భంగా కోనేరు సెంటర్‌లో గిరోహే హుస్సేనీ ఆధ్వర్యంలో చెస్ట్ బీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కోనేరు సెంటర్‌లో అప్సర బాదంపాలు వారి సౌజన్యంతో, పండ్ల వర్తకుల సంఘం ఆధ్వర్యంలో టీ, అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయశారు. ఈ కార్యక్రమములో షేక్ జలీల్ మైనార్టీ తెలుగుదేశం నాయకులు సయ్యద్ ఖాజా, అమీర్, ఇలియాస్ పాషా, అమీన్, మిర్జా రియాజ్ హుస్సేన్ మాస్టర్ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొని రక్తార్పణ చేస్తున్న పుర ప్రజలకు విరివిరిగా సేవలు అందించారు. ముఖ్యముగా ఫాతిమా డ్రెస్సెస్ అధినేత మస్తాన్ కి కుమారుడు మౌలా షరీఫ్ శీతల పానీయాలు, మజ్జిగ సరఫరా చేశారు. స్థానిక కోనేరు సెంటర్‌లో యా హుసైన్ యా హుసేన్ యా హుసైన్ అనే నినాదాలతో ప్రతి ఒక్కరు చెస్ట్ బీటింగ్ లో పాల్గొన్నారు.

## హుసేన్ హుసేన్ నామస్మరణంతో మాగల్లు గ్రామం



**నందిగామ, జులై 17, మేజర్ న్యూస్ :** మండలం లోని మాగల్లు గ్రామంలో మొహర్రం 11వ రోజు షహదత్ కార్యక్రమాన్ని కుల మతాలకతీతంగా నిర్వహించిన గ్రామ పెద్దలు, మొహరం నెలను దుఃఖ దినాలుగా పరిగణించే ముస్లిం మతసామరస్యంలో భాగంగా మాగలు గ్రామంలో కులమతాలకతీతంగా మొహరం 11వ రోజు సహజ కార్యక్రమాన్ని హుసేన్ హుసేన్ నామస్మరణంతో ఊరు వాడల పీర్ల రూపంలో ఊరేగించి వాళ్ళ కోరుకున్నటువంటి మొక్కలు తీర్చే పీర్లుగా గ్రామంలోని ప్రజలందరూ మొక్కులు మొక్కుకొని మొహరం 11వ రోజు షహదత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ కాజా, షేక్ మస్తాన్, షేక్ గౌస్ బడే మియా షేక్ సుభాని షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి పురస్కరించుకొని స్వామి వారికి తులసిమాల అర్చన కర్పూర హారతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్:** శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో తొలి ఏకాదశి పురస్కరించుకొని బాబాప్రసాద్ శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి తులసి మాల అర్చన, కర్పూర హారతి భక్తుల నడుమ నిర్వహించారు. అనంతరం ఆషాడ మాసంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి ఆషాడసారే, శాకంబరీఅలంకరణ, వివిధ విశిష్టమైన పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో సంతోషమైన జీవనం సాగేలా భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని స్వామివారిని కోరుతూ తొలి ఏకాదశి శుభాకాంక్షలు మాజీ మున్సిపల్ చైర్మన్ కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రధాన కార్యదర్శి మోటమర్రి బాబా ప్రసాద్ తెలిపారు. స్వామివారి సేవలో పాల్గొన్న జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు మాట్లాడుతూ సూర్య భగవానుడు తన ఉత్తరాయణం ముగించుకుని దక్షిణాయనంలోకి ప్రవేశించే రోజని శ్రీ మహావిష్ణు భగవానుడు నాలుగుమాసాలు నిద్ర కు ఉపక్రమించే రోజని హిందువుల పండుగలు ఈరోజుతోనే ప్రారంభమవుతాయని సనాతన ధర్మంలో తొలి ఏకాదశికి ప్రాముఖ్యత విశిష్టత ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటమర్రి బాబా ప్రసాద్, గడ్డంరాజు, గాదె రమణ, కాంతారావు, హయగ్రీవరావు, కన్యకా పరమేశ్వరిదేవస్థాన పూజారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# యువతకు ఏకలవ్యుని జీవితం ఆదర్శం






**కంచికచర్ల జూలై 17 మేజర్ న్యూస్ :** కృషి, పట్టుదల, ఏకాగ్రతకు మారుపేరు ఏకలవ్యుడు అని కంచికచర్ల పట్టణ వైసిపి అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ వేమా సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక ఇందిరా కాలనీలో ఏకలవ్య కార్యనిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సురేష్ బాబు మాట్లాడుతూ ధనుర్విద్యలో తిరుగులేని మహావీరుడు ఏకలవ్యుడని సంబోధిస్తూ ఏకలవ్యుని జీవిత చరిత్రను క్లుప్తంగా తెలిపారు. అంతేకాకుండా గురువు కాని గురువుకి గురుదక్షిణగా తన బొటన వేలును త్యాగం చేసిన ఏకైక వీరుడు ఏకలవ్యుడు అని కొనియాడారు. నేటి సమాజంలో అలాంటి త్యాగాలకు విలువ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువకులు ఏకలవ్యుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ముందుగా ఏకలవ్యుని విగ్రహానికి సురేష్ కమిటీ వారితో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు, కేకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కావాటి ఉషారాణి, కావాటి రాంబాబు, మేచర్ల రాజా, వంశీ,కట్టా తిరుపతిరావు, కట్టా బాబు, కావాటి ఆదినారాయణ, మేచర్ల దుర్గాప్రసాద్ తిమ్మసర్తి విజయ్, పోన్నపల్లి శ్రీనివాసరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు (324), ఆకుల రామారావు,దేవిరెడ్డి లక్ష్మీనారాయణ, దాదె బుచ్చిబాబు, రెడ్డి, మండల శివ,చందు, ఏకలవ్య కార్యనిర్వహణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల పాలనలో 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు

### ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం, జూలై 17, మేజర్ న్యూస్ : వైసీపీ గత ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా 1.75 లక్షల ఎకరాల భూ అక్రమణలకు పాల్పడ్డారని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బుధవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలో వైసిపి నాయకులు ఆక్రమించిన భూముల విలువ రూ. 35,576 కోట్లకు పైగా ఉంటుందన్నారు. పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పదివేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.9750 కోట్లు దోపిడీకి పాల్పడ్డారని ఆరోపణల వర్షం కురిపించారు. పేదల ఇళ్ల స్థలాలు పేరుతో రైతుల వద్ద నుండి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసిన వైసిపి నాయకులు వాటిని ఎక్కువ ధర కు ప్రభుత్వానికి అమ్మి వేల కోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హాయగ్రీవ భూములను, తిరుపతి రేణిగుంట లోని మఠం భూములను 982 ఎకరాలు ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల విలువైన ఆస్తిని కాజేసేందుకు ప్రయత్నించారని వెంకట్రావు వైసీపీ నాయకుల దోపిడీ పై నిప్పులుచెరిగారు. ఋషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజాదనాన్ని వృధా చేశారని, వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం జిల్లా కేంద్రాల్లో అత్యంత విలువైన భూములు రెండు ఎకరాల చొప్పున నామమాత్రపు లీజుకు కేటాయించుకున్నారని వైసీపీ నాయకుల పై ద్వజమెత్తారు. ఉచిత ఇసుక పేరుతో రాష్ట్రవ్యాప్తంగా రూ.9,500 కోట్ల దోపిడీకి పాల్పడ్డారని ఎక్కడ చూసినా వైసిపి నాయకుల దోపిడీ దౌర్జన్యాలె కనిపిస్తుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ప్రజలకు ఉచితంగా ఇసుక ఇస్తున్నామని ప్రజల భూములను అధికారికంగా కబ్జా చేసుకునేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పెట్టారని, అత్యంత దుర్మార్గమైన ఈ చట్టాన్ని తమ ప్రభుత్వం రద్దు చేసిన సంగతిని ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. వైసీపీ నాయకుల దోపిడీ దౌర్జన్యాల కారణంగా, అభివృద్ధి పరంగా రాష్ట్రం 20ఏళ్ళు వెళ్లిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా సాగించిన దోపిడీపై ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు తమ ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నామని యార్లగడ్డ తెలిపారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకుల ఆక్రమించిన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. గత ప్రభుత్వం హయాంలో సాగించిన అక్రమాలపై తమ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ హెచ్చరించారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి ఎన్టీఆర్





**నందిగామ, జులై 17, మేజర్ న్యూస్:** తెలుగు భాషారత్న జీవన సాఫల్య పురస్కార గ్రహీత తుర్లపాటి నాగభూషణరావు నాగరాజు రచన చేసిన 'జీవన రాగాలు' పుస్తకాన్ని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆవిష్కరించారు బుధవారం నందిగామ పట్టణం 13వ వార్డులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవ నినాదాన్ని చాటి చెప్పింది స్వర్గీయ ఎన్టీఆర్ అయితే ప్రపంచవ్యాప్తంగా తెలుగువారిని ఉన్నత స్థాయిలో ఉండే విధంగా కృషి చేసింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని గుర్తు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ తెలుగు భాషా రత్న జీవన సాఫల్య పురస్కార గ్రహీత తుర్ల పాటి నాగభూషణరావు స్వయంగా రచించిన జీవన రాగాలు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం నిజంగా అదృష్టం అని అంతటి మహో న్నత వ్యక్తుల పక్కన కూర్చునే అదృష్టం కలిగించినందుకు అందరికీ ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలియజేశారు. తానా ప్రపంచ సాహితీ సభలలో పాల్గొం టున్న వారికి ఈ సందర్భంగా ఆత్మీయ సత్కారం చేసుకోవడం నిజంగా గొప్ప విషయమని అందునా నాగభూషణ రావు ఈ నియోజకవర్గంలో రావులపాడు కు చెందిన వారు కావడం మన ప్రాంత అదృష్టముగా భావించవచ్చు అన్నా రు. స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావుకి సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువ అని ఆయన సంపాదనలో అధిక శాతం పుస్తకాలకే ఖర్చు చేసే వారంటంలో అతిశయోక్తిలేదని ఈ సందర్భంగా వివరించారు. ప్రపంచ సభలలో మంచి పురస్కారం లభించాలని అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి అరుదైన పురస్కారాలు అందే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పెద్ద మసీదులో మొహరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

**నందిగామ, జులై 17, మేజర్ న్యూస్ :** పట్టణం లోని జామియా మస్జిద్ (పెద్ద మస్జిద్)నందు ముహర్రం నెల 1 వ తారీఖు నుంచి 10 వ తారీఖు వరకు అత్యంత భక్తి శ్రద్ధాలతో అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహీ వసల్లం వారి మనవడు, వారి కుటుంబీకులు వారి శ్రేయేభిలాషులు మొత్తం 72 మంది దైవ ధర్మం,సత్య ధర్మం, ఇస్లామ్ ధర్మం పరిరక్షణ కోసం దుర్మార్గులైన యజీద్ కి చెందిన 22000 సైన్యం మీద సత్యం ధర్మం కోసం,ఇస్లాం ధర్మపరిరక్షణ కోసం కర్బల మైదానంలో 10 రోజులపాటు చారిత్రక యుద్ధం చేసి తమ ప్రాణాలను త్యాగం చేసిన అమర వీర చరిత్రకు సంబందించిన చారిత్రక విషయాలను బోధించారు. బుధవారం నాడు షహదత్ సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి ఇమాం హుస్సేన్ యొక్క త్యాగ నిరీతిని కొనియాడుతూ,స్మరించు కుంటు కర్బల మైదానంలో జరిగిన వీరోచిత యుద్ధ చరిత్రను బోధించిన అనంతరం ఫాతెహా ఖాని జరిపి ప్రపంచ శ్యాంతి కోసం, విశ్వ మానవాళి సుఖ సంతోషాలకోసం, ఆయురా రోగ్యాల కోసం,అష్టైశ్వర్యాల కోసం,పరమత సహనం కోసం,ఇహ,పరలోకాల సాఫల్యం కోసం చనిపోయిన పెద్దలకు స్వర్గం ప్రాప్తి కలగాలని ప్రత్యేక దువా నిర్వహించారు.తదనంతరం "షర్బత్" పంపిణీ చేశారు.. ఈ కార్య క్రమంలో పెద్దఎత్తున ముస్లింలు,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## భార్య జ్ఞాపకార్థం అన్నదాన వితరణ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ కొల్లిపర నాగ పోతరాజు (మధు) తన సతీమణి శివ పార్వతి జయంతి సందర్భంగా బుధవారం చల్లపల్లి పార్వతమ్మ తోట లోని ఆదరణ వృద్ధాశ్రమ ము, నిమ్మల తోట లోని సియోను వృద్ధాశ్రమము లలో వృద్ధులకు అన్నదాన వితరణ జరిపించారు. సియోను వృద్ధాశ్రమ నూతన భవనం నిర్మాణం కోసం నిర్వాహకులు శీలం భాస్కరరావు కు రూ 10,116/-లు ఆర్థిక సహాయంను లయన్ కొల్లిపర మధు అంద చేశారు. ఈ కార్యక్రమాలలో లయన్ మధు కుటుంబ సభ్యులు కోడలు కొల్లిపర మౌనిక (దీప్తి),అల్లుడు అన్నవరపు మణి కంఠ, కుమార్తె అన్నవరపు మౌనిక, మనుమడు, మనుమరాళ్లు ల తో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రాయపాటి రాధాకృష్ణ, కార్యదర్శి లయన్ కస్తూరి వెంకట వర ప్రసాద్, లయన్ నర్రా సాయిబాబు, లయన్ తగిరిశ సాంబశివరావు, లయన్ కొక్కిలీ గడ్డ మణి ప్రభాకరరావు, లయన్ అన్నవరపు పాండు రంగారావు, లయన్ వరద హర గోపాల్, లయన్ ఉప్పల సాంబశివ రావు, లయన్ దోనేపూడి సురేంద్ర బాబు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# "కారంచేడు మృత వీరులకు నివాళులు"

**నందిగామ, జులై 17, మేజర్ న్యూస్:** బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం నాడు నందిగామ యాదవ బజారు లో బహుజన సేవా సమితి కార్యాలయం లో "కారంచేడు మృత వీరుల సంస్మరణ సభ"నిర్వహించారు. బహుజన సేవా సమితి జిల్లా అధ్యక్షులు ప్రత్తిపాటి సూర్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ముందుగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బహుజన సమాజ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్ప రాజు, ముఖ్య అతిథిగా గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1985 జులై 17 న కారంచేడు లో జరిగిన మారణహోమం లో ఆరుగురు మాదిగలు అమరులైన విషయం అందరికి తెలిసిందేనని,కారంచేడు మారణహోమం జరిగి నేటికి 39 సంవత్సరాలు అవుతుందని,ఈ సంఘటన లో దోషులను శిక్షించాలని జాతీయ స్థాయిలో దళిత బహుజన సమూహాము పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వ హించారు.ఆ ఉద్యమం ఫలితంగా దళితులు రక్షణ కోసం 1989 లో ఎస్సి, ఎస్ టి అట్రాసిటీ చట్టం ఏర్పాటు చేయబడినదని,ఐనప్పటికి ఆనాటి నుండి నేటి వరకు అనేక అత్యాచారాలు హత్యలు దాడులు దౌర్జన్యాలు లాంటి సంఘ టనలు జరుగుతునే ఉన్నాయి.అయినా దళిత వర్గాలలో కొంచమైనా మార్పు రాలేదు రాజకీయ చైతన్యం అసలు కలగడమే లేదని, రాజ్యాధికారం సాధిం



చనంత కాలం ఈ దాడులు జరుగుతూ నే వుంటాయని, ఆనాడు కారంచేడు మృతవీరుల త్యాగాలు స్ఫూర్తి గా తీసుకుని, రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్నేహక్లబ్ జాతీయ నాయ కులు తాల్లూరి రజనీకాంత్, జిల్లా గవర్నర్ కే జడ్ ఎస్ కుమార్, ఆంధ్రా బ్యాంక్ విశ్రాంత ఆదిమళ్ల బాబూజి,జాషువా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోట రవీంద్ర నాథ్, బహుజన సేవా సమితి జిల్లా నాయకులు యర గొర్ల రామా రావు, మేకల దుష్యంత్, యరగొర్ల ఉదయ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి జనసేన క్రియాశీలక సభ్యత్వ మహా యజ్ఞం



### సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలి....

### బాడిశ మురళీకృష్ణ

**జగ్గయ్యపేట జూలై 17 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ కోసం కష్టపడి పనిచేసిన జనసైని కులు వీరమహిళలు పార్టీ శ్రేణులు అందరూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాలుగో విడత జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 18 వ తేదీ నుంచి 28 వ తేదీ వరకు ఈ కార్యక్రమం పది రోజులపాటు నిర్వహించేందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారని మూడు నెలల క్రితమే క్రియాశీలక సభ్యుల సభ్యత్వ గడువు అయిపోయినప్పటికి ఎన్నికల సమయం కావడం తో పార్టీ శ్రేణులని గందరగోళ పరచకూడదని భావించి మూడు నెలలు పాటు వర్తించే రెన్యువల్ రుసుమును పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో చెల్లించారాని తాజాగా ఈ ఏడాదికి సంబంధించి క్రియశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మళ్ళీ ప్రారంభించనున్నారని 18 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి జనసైనికులు వీరమహిళలు పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పార్టీ సభ్యత్వం తీసుకున్న వ్యక్తి ప్రమాదవ శాత్తు గాయపడి హాస్పటల్ పాలైతే ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు దురదృష్టవ శాత్తు ఆ వ్యక్తి మరణిస్తే వారి కుటుంబానికి భరోసాగా రూ.5 లక్షలు అందజేస్తారని కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేపటి నుండే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం

**వత్సవాయి జూలై 17 మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 వ తేదీ నుంచి 28 వ తేదీ వరకు దేశం లో ఎక్కడ లేని విధంగా ఏ రాజకీయా పార్టీ అమలుచేయని విధంగా జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వత్సవాయి మం డలం వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం లాగా జరుపుకోవాలని మండల అధ్యక్షులు రేగండ్ల వెంకట్రామయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామాలలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవచ్చు అని తెలిపారు. ఈ సమాచారాన్ని మండలంలో ఉన్న జన సైనికులు మహాయజ్ఞం ల భావించి ప్రతి ఒక్కరికి తెలియజేసి రాష్ట్రములో జగ్గయ్యపేట నియో జకవర్గాని ప్రధమ స్థానంలో నిలబెట్టే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియని విజయవంతం చేయాలనీ పవన్ కళ్యాణ్ పిలు పునివ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ సమాచారాన్ని అందరి దృష్టికి తీసుకెళ్లి సద్వినియోగం పరుచకునేలా చూస్తారని ఆశిస్తున్నానని అన్నారు. సమాచారం కొరకు జన సేన పార్టీ మండల అధ్యక్షులు రేగండ్ల వెంకట్రామ య్య (గోవింద్) ఫోన్ నెం. 8187843414, మండల ఉపాధ్యక్షులు జొన్నల రామకోటేశ్వరరావు 8309690194, తుడుము శైలజ మండల ప్రధాన కార్యదర్శి 7780216750, యంబ్రాతి బాబూరావు 9948846361 లను సంప్రదించ గలరని తెలిపారు.

## శ్రీ సీతారామ లిఫ్ ఇరిగేషన్ ద్వారా నీటి విడుదల

రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం



**నందిగామ, జూలై 17, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో శ్రీ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రాఘవాపురం - కమ్మవారిపాలెం లో సాగు నీటిని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విడుదల చేశారు.శ్రీ సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ వద్ద పూజలు నిర్వహించి రాఘవాపురం - కమ్మవారిపాలెం పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. జగన్ పాలనలో అసమర్థ, అవినీతి, చేతగాని నాయకులు ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేశారని తంగిరాల సౌమ్య విమర్శించారు. ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేయ టంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల పార్టీ నేతలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




### సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## గంగానమ్మకు ఆషాడ మాస సారె

**హనుమాన్ జంక్షన్, జూలై 17, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మ వారికి ఆషాడ మాస సారె కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని అన్ని మండలాల్లో అమ్మవారికి సారె సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం బాపులపాడు గ్రామం నుండి గంగానమ్మ అమ్మవారికి సారె సమర్పించడం జరిగిందని గన్నవరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు తెలిపారు. కృష్ణాజిల్లా మహిళా కన్వీనర్ నాగరాజు కుమారి మాట్లాడుతూ మహిళా కమిటీల సహకారంతో భక్తులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో “ జై దుర్గా” నామస్మరణతో బాపుల పాడు గ్రామంలోని శ్రీ రామాలయం నుండి గంగానమ్మ అమ్మవారి వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీ, గ్రామ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

### సీఎం అధికారిక నివాసం

## వన్ జనపథ్‌లో చంద్రబాబు ప్రత్యేక పూజలు

ఢిల్లీలో సీఎం చంద్రబాబు గృహప్రవేశం-పర్యటన విజయవంతం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఢిల్లీలో సీఎం అధికారిక నివాసం వన్ జనపథ్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. అనంతరం వన్ జనపథ్ లో ఎపి భవన్ రెసిడెన్స్ కమిషనర్ లావు అగర్వాల్ తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు కి కేంద్రంలో మంత్రిత్వ శాఖల పరంగా పెండింగ్ వున్న పనుల వివరాలు తెలియజేసినట్లు



ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి సీఎం రమేష్ బాబు, ఎంపి లావు కృష్ణదేవరాయులు, కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, చిత్తూరు ఎంపి డి.ప్రసాద రావులతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.



# తొలి ఏకాదశి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు కలిగించాలి

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, జులై 17, మేజర్ న్యూస్ :** ముస్లిం సోదరులకు, హిందువులకు ఒకే రోజు కలిసి వచ్చిన రెండు విశేష పర్వదినాల సందర్భంగా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నియోజకవర్గ ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేశారు. హిందువులకు ఎంతో ప్రత్యేకమైన తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేస్తున్న భక్తులందరికీ ఆ భగ వంతుడు ఆనంద, ఆరోగ్య, ఐశ్వర్యాలను ప్రసాదిం చాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బుధవారం నందిగామ పట్టణంలో శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి



దేవస్థానంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించి, సారె సమర్పించారు. సముద్రాల సురేష్ కళ్యాణి దంపతుల ఆధ్వర్యంలో తిరుమలకు 11 జంటలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, నందిగామ ఎమ్మెల్యే గా తంగిరాల సౌమ్య విజయం సాధించాలని కోరుతూ సముద్రాల సురేష్ కళ్యాణి దంపతుల మొక్కులు తీర్చుకునే కార్యక్రమంలో బుధవారం తిరుమలకు 11 జంటలు బయలుదేరారు. ఈ సందర్భంగా నందిగామ రథం సెంటర్ నుండి బయలుదేరిన వారి ప్రయాణం విజయవంతంగా పూర్తిచేసుకొని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని రావాలని ఎమ్మెల్యే తంగిరా సౌమ్య వారికి అభినందనలు తెలియజేసారు.

# రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ డా. జి. సృజన



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఖాతాదారుల ఆధారాభిమానాలు పొందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన బ్యాంకు అధికారులకు సూచించారు. నగరంలోని విద్యాధరపురం, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంకు బ్రాంచిని బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి సృజన జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మన జిల్లాలో 73 బ్రాంచ్‌లు, విజయవాడ నగరంలో 40 బ్రాంచ్ శాఖల ద్వారా ఖాతాదారులకు సేవలను అందిస్తుందన్నారు. ఖాతాదారులకు నమ్మకం కలిగిస్తూ స్నేహపూర్వకమైన వాతావరణంలో సేవలందించి నపుడే బ్యాంకింగ్ రంగంలో పోటీతత్వాన్ని ఎదుర్కోగలుగు తామన్నారు. ఖాతాదారులకు నమ్మకమైన సేవలందించినప్పుడే వారు బ్యాంకులకు చేరువ అవుతారన్నారు. విజయవాడ నగరం వ్యాపార రంగానికి కీలమైనదన్నారు. ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఉన్నాయని అన్నారు. పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, రైతులకు అవసరమైన పంట రుణాలను సకాలంలో అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదా రులకు రుణాలు అందించడంలోను, ముద్ర రుణాలను మంజూరు చేయడం లో బ్యాంక్ అధికారులు ముందుకు రావాలన్నారు. ఔత్సాహికవంతులైన యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి రుణాలను మంజూరు చేసిన్నట్లయితే వ్యాపారాన్ని మరింత విస్తృత పరిచి ఖాతాదారుల మన్ననలను పొందగలుగుతారని కలెక్టర్ సృజన అన్నారు. జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చెయ్యాలని, డిపాజిట్ల కోసం జన్ ధన్ ఖాతాలని మరింత పెంపొందించు కావాలని కోరారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ భాస్కర రావు మాట్లాడుతూ సమాజంలోని బడుగు వర్గాల ఆర్థిక అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. తమ బ్యాంకు ద్వారా వ్యవసాయ దారులకు పారిశ్రామిక వేత్తలతో పాటు విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారుల అభిమానాన్ని పొందడమే ప్రధాన ఎజెండాగా తమ బ్యాంకు అధికారులు సేవలందిస్తారన్నారు. స్వయం సహాయ సంఘాలకు గృహ నిర్మాణాల లబ్ధిదారులకు, వ్యవసాయ, విద్య రుణాలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో విద్యాధర పురానికి చెందిన నాగ సునీతకు ఏడు లక్షల కార్ లోన్ అందజేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ జోనల్ హెడ్ సీవీయన్ భాస్కర రావు, రీజనల్ హెడ్ మువ్వల శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్స్ హరీష్ బేతా, ఐఎస్ఎస్ మూర్తి, ఇతర బ్యాంక్ అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



